వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 217 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | ఫిబ్రవరి 2025 | వెల : రూ 10/-

# బీసీసెల్లారా!

**-దేశంలోని 80 కోట్ల బీసీ జనాభాకు బిచ్చం వేసినట్టుగా ఒక్కొక్కరి మీద 30 రూపాయల నిధి కేటాయించారు.**



కోదూరు చంద్రయ్య కుమ్మర గారు కన్వీనర్ బీసీ కే యు పి ఎస్ టిఎస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా



ఆడేపు లక్ష్మీనారాయణ గారు కన్వీనర్ మంచిర్యాల జిల్లా బీసీ కేయూపిఎస్



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి



కే ఏ నర్సింహులు గారు BCKUPS TS కరీంనగర్ జోన్ కన్వీనర్



బాలసాని శ్రీనివాస్ గౌడ్ గారు కో కన్వీనర్ బి సి కే యు పి ఎస్ మంచిర్యాల జిల్లా

దేశంలో 80 కోట్ల జనాభా కలిగిన బీసీల సంక్షేమానికి కేంద్ర బడ్జెట్లో కేవలం 2500 కోట్ల రూపాయలు మాత్రమే కేంద్ర ప్రభుత్వం పెట్టడం జరిగిందని బిసి కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాజీ న్యాయమూర్తి తరిగొప్పుల మహేందర్ గారు అన్నారు ఇది బీసీల పట్ల తీవ్రమైన వివక్షగా చెప్పుకోవచ్చు బీసీల ఓట్లతో గెలిచిన బిజెపి పార్టీ అగ్రకులాల ఎదుగుదలకు మాత్రమే కృషి చేస్తుంది అందుకే వడ్డించేటోడు మనవాడు ఉండాలి అగ్రకులాలను శాసనసభలకు పంపించి బీసీలకు న్యాయం జరగాలంటే ఎట్లా జరుగుతుంది ? అని ప్రశ్నించారు ఇకముందు కేవలం బీసీలను మాత్రమే అత్యధిక సంఖ్యలో శాసనసభలకు శాసనమండలికి పార్లమెంటుకు పంపించాలని కోరారు అప్పుడే బీసీల అభివృద్ధి సాధ్యపడుతుంది ఎంత ప్రయత్నం చేసినా కుక్క తోక వంకరగానే ఉంటుంది సక్కగా అసలే కాదు, అగ్రకులాలు కూడా బీసీల కోసం అసలే పని చేయరనేది నిజం వాటి బుద్ధి వంకర బుద్ధి ఇది స్వతంత్రం వచ్చిన కానుంచి స్పష్టంగా కనపడుతుంది కాబట్టి రేపు జరగబోయే శాసనమండలి ఎమ్మెల్సీ ఎన్నికలలోను తదుపరి స్థానిక సంస్థలైన గ్రామపంచాయతీలు ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పిటిసి ఎన్నికలలోను బీసీ కులాల అభ్యర్థులను గెలిపించుకోవడానికి మనము ప్రయత్నం చేయాలని మహేందర్ గారు కోరినారు ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం కరీంనగర్ జోన్ కన్వీనర్ కే ఏ నరసింహులు గారు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం కన్వీనర్ కోదూరి చంద్రయ్య గారు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో కన్వీనర్ కడార్ల నరసయ్య గారు మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆడేపు లక్ష్మీనారాయణ గారు మంచిర్యాల జిల్లా మహిళా విభాగం కన్వీనర్ శ్రీమతి మూల రేణుక భాస్కర్ గౌడ్ గారు తదితరులు పాల్గొన్నారు

విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 217 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | ఫిబ్రవరి 2025 | వెల : రూ 10/-



## ఒక్క మురికివాడను కూల్చం..

- ఢిల్లీ ప్రచారంలో మోడీ హామీ
- కాంగ్రెస్, ఆప్ అవినీతిలో రెండూ ఒకటే
- ప్రజాప్రయోజనాలకే తాము పెద్దపీట వేస్తాం

**న్యూఢిల్లీ**
ఢిల్లీలో అధికారంలోకి వస్తే ఇక్కడ ఒక్క మురికివాడను కూడా కూల్చమని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ హామీ ఇచ్చారు. తాము ప్రచారం కోసం ప్రకటనలు చేయమని, చేసిన వాగ్దానాలను నిలబెట్టుకునేందుకు బడ్జెట్‌లో -మిగతా 3 లో

## చారిత్రక సర్వే...

# తేలిన లెక్క..!

### తెలంగాణలో బీసీ జనాభా 46.25 శాతం.




- 4న క్యాబినెట్ ముందుకు
- అదేరోజు అసెంబ్లీకి సమర్పణ
- వెనుకబడిన తరగతులకు న్యాయం చేయాలనేదే తమ ఆకాంక్ష
- కులగణన నివేదికపై ప్రత్యేక చర్చ
  మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

**రాష్ట్రంలో బీసీలే అధికం**



**హైదారాబాద్**
రాష్ట్రంలో కులగణన లెక్క తేలింది. ప్రణాళిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా రాష్ట్రంలో కులగణన అంశంపై రూపొందించిన నివేదికను మంత్రివర్గ ఉపసంఘానికి అందజేశారు. మంత్రివర్గ ఉప సంఘం సమావేశమై నివేదికపై చర్చించిన అనంతరం మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. వెనుకబడిన తరగతులకు న్యాయం -మిగతా 3 లో



## రాందేవ్ బాబాకు కేరళ కోర్టు షాక్

- నాన్‌బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ
- పతంజలి ఎండి బాలకృష్ణకు కూడా..

**న్యూఢిల్లీ**
పతంజలి ఆయుర్వేద సంస్థ వ్యవస్థాపకులు, యోగా గురువు రాందేవ్ బాబాకు కేరళలోని జిల్లా కోర్టు షాకిచ్చింది. బాబాతో పాటు, ఆ సంస్థ ఎండి ఆచార్య బాలకృష్ణలకు నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. పతంజలికి చెందిన దివ్య ఫార్మసీ వైద్యవిధానాలపై -మిగతా 3 లో

# కేంద్రంపై యుద్ధమే



- కిషన్‌రెడ్డి, సంజయ్ పదవులకు రాజీనామా చేయాలి
- కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై బీజేపీ వివక్ష
- బడ్జెట్‌ను అడ్డం పెట్టుకుని రాష్ట్రాల సమగ్రతను దెబ్బతీస్తోంది
- పార్టీలకతీతంగా కలిసి రండి
- నేడు దిష్టిబొమ్మల దగ్ధానికి పిలుపు
- కేంద్ర బడ్జెట్‌కు నిరసనగా ధర్నాలో మహేష్‌కుమార్‌గౌడ్ ఆగ్రహం


**హైదరాబాద్**
కేంద్రంలోని బీజేపీ సర్కారు ప్రవేశ పెట్టిన బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా బీజేపీపై యుద్ధం ప్రకటించారు. రాష్ట్రానికి ఒక పైసా తీసుకురాని కేంద్ర మంత్రులు జి కిషన్‌రెడ్డి, బండి సంజరుకుమార్ తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌ను అడ్డం పెట్టుకుని రాష్ట్రాల సమగ్రతను దెబ్బతీసి, ఆధిపత్యం చెలాయించాలనే కుట్రను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్, ప్రతిపక్ష పాలిత -మిగతా 3 లో



## బీసీ మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలి

- చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు
- బీసీ బంధు కింద రూ.20 లక్షలివ్వాలి : ఎంపీ ఆర్. కృష్ణయ్య, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న
- తమిళనాడులో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలు చేయడం లేదు
- తమిళనాడు రాజ్యసభ సభ్యులు విల్సన్

**వరంగల్**
చట్టసభల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని, బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు -మిగతా 3 లో



## రేపు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం

- బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ ఉపకులాల వర్గీకరణపై ఒక్క రోజు చర్చ
- 15 నుంచి బడ్జెట్ సమావేశాలు?
- 17న రాష్ట్ర బడ్జెట్‌కు అవకాశం
- ఒకట్రెండు రోజులు అటు ఇటుగాపంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్?

**హైదరాబాద్,**
మంగళవారం శాసనసభ, శాసనమండలి సమావేశం కానున్నాయి. సమావేశాలు మంగళవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతాయని అసెంబ్లీ కార్యదర్శి వీ నర్సింహాచార్యులు ఆదివారం తెలిపారు. ఈ మేరకు అసెంబ్లీ స్పీకర్, మండలి చైర్మన్ ధ్రువీకరించారని -మిగతా 3 లో




## నేటి నుంచి ఎమ్మెల్సీ నామినేషన్లు


- వరంగల్-ఖమ్మం-నల్లగొండ నియోజకవర్గ ఎన్నికల ప్రక్రియ షురూ
- 10 వరకు నల్లగొండలో నామినేషన్ల స్వీకరణ.. 27న ఎన్నికలు
- 12 జిల్లాల్లో 24,905 మంది ఉపాధ్యాయ ఓటర్లు

**నల్లగొండ,**
వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మె ల్సీ ఎన్నికలకు సంబంధించి సోమవారం నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. వచ్చే నెల 29తో ప్రస్తుత ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పదవీ కాలం పూర్తి కానున్న -మిగతా 3 లో

## చైనా, కెనడా, మెక్సికోలపై అదనపు టారిఫ్‌లు !

- ఉత్తర్వులపై ట్రంప్ సంతకాలు
- తలెత్తిన వాణిజ్య యుద్ధం ?

**వాషింగ్టన్**
అమెరికాకే తమ ప్రాధాన్యత, అమెరికన్ల ప్రయోజనాలే ముఖ్యమంటూ ఎన్నికల ప్రచార సమయం నుండి చెప్పుకుంటూ వచ్చిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అధికారంలోకి వచ్చిన రోజుల వ్యవధిలోనే వరుసగా తాననుకున్న చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగానే మెక్సికో, కెనడా, చైనాల నుండి వచ్చే దిగుమతులపై అదనపు టారిఫ్‌లు



విధించారు. ఈ మేరకు శనివారం ఆయన ఉత్తర్వులపై సంతకాలు చేశారు. ఈ టారిఫ్‌లు మంగళవారం నుండి -మిగతా 3 లో

## 15లోగా పంచాయతీ ఎన్నికల షెడ్యూల్

- కాంగ్రెస్ నాయకులు అప్రమత్తంగా ఉండాలి
- ఖమ్మం పర్యటనలో పొంగులేటి

**ఖమ్మం,**
త్వరలో గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులే టి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఖమ్మం జిల్లా వైరా మండలంలోని విప్పలమడకలో -మిగతా 3 లో



# సోనియా, రాహుల్, ప్రియాంకలపై క్రిమినల్ కేసు నమోదు



**ముజఫర్‌పూర్**
రాష్ట్రపతి ప్రసంగంపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు కాంగ్రెస్ నేతలు సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీలపై ముజఫర్‌పూర్ చీఫ్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ (సీజేఎం) కోర్టులో ఫిర్యాదు నమోదైంది. రాష్ట్రపతి ప్రసంగం అనంతరం పార్లమెంటు వెలుపల.. ఆమె ప్రసంగం బాగోలేదని చెప్పడం సరికాదనీ, కాంగ్రెస్ నేతలు ద్రౌపది ముర్మును అవమానించేందుకు ప్రయత్నించారని సదరు పోలీస్ స్టేషన్ పరిధిలోని లహ్లాద్‌పూర్ పటాహి నివాసి ముజఫ్ఫాపూర్‌కి చెందిన ప్రముఖ న్యాయవాది సుధీర్ కుమార్ ఝా కోర్టులో ఫిర్యాదు చేశారు. భారత న్యాయ సంహిత(బీఎన్ఎస్) 2023లోని 352, 351(2) (3) 79, 151 61(2) కింద వీరిపై కేసు నమోదైంది. ఆరోపణలు రుజువైతే.. నిందితులకు రెండు నుంచి ఏడేండ్ల వరకు జైలుశిక్ష పడే అవకాశం ఉన్నదని సుధీర్ తెలిపారు. కాగా, ఈ పిటిషన్‌ను ఈనెల 10న కోర్టు విచారించనుంది. కాగా, జనవరి 31వ తేదీన పార్లమెంటు సమావేశాలు ప్రారంభమయ్యాయి. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా మొదటగా ఉభయసభలనుద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించారు. రాష్ట్రపతి ప్రసంగంపై పార్లమెంటు వెలుపల మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు కాంగ్రెస్ సీనియర్ నేత సోనియాగాంధీ ”రాష్ట్రపతి ప్రసంగం పేలవంగా ఉంది. చివరి వరకు ఆమె మాట్లాడలేక అలసిపోయింది” అని అన్నారు. ఆ తర్వాత రాహుల్ గాంధీ.. తన తల్లి మాటలకు మద్దతిస్తూ.. 'రాష్ట్రపతి ప్రసంగం బోరింగ్‌గా ఉంది. చెప్పిన విషయాన్నే పదే పదే చెప్పారు” అని అన్నారు. ఈ వ్యాఖ్యలకు వ్యతిరేకంగా కేసు నమోదైంది.ల

# ఆప్ కార్యకర్తలపై బీజేపీ దాడి చేస్తోంది: కేజ్రీవాల్



ఢిల్లీ:
ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలపై బీజేపీ దాడి చేస్తోందని మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. ఈ మేరకు ఆదివారం ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. తాను పోటీ చేస్తున్న న్యూఢిల్లీ నియోజకవర్గంలో స్వతంత్ర పరిశీలకులను నియమించాలని డిమాండ్ చేశారు. అంతేగాక ఆప్ కార్యకర్తలకు ఈసీ భద్రత కల్పించాలని, వారిపై దాడి చేసిన బీజేపీ నాయకులను వెంటనే అరెస్ట్ చేయాలని కోరారు. భద్రతను నిర్వహించడంలో విఫలమైన పోలీసులను సస్పెండ్ చేయాలని అన్నారు. ఢిల్లీలో ఎక్కడైనా గూండాయిజం జరుగుతున్నట్లు చూస్తే దాన్ని వీడియో తీయాలని, అయితే ఈ సమయంలో మిమ్మల్ని మీరు సురక్షితంగా ఉంచుకోవాలని కేజ్రీవాల్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గూండాయిజానికి వ్యతిరేకంగా ఢిల్లీ మొత్తం ఏకం కావాలలని పిలుపునిచ్చారు.

# అండర్ 19 విజేత మహిళల జట్టుకు అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ




**హైదరాబాద్**
భారత అమ్మాయిల జట్టు ఐసీసీ అండర్-19 మహిళల టీ20 వరల్డ్ కప్ గెలవడం తెలిసిందే. ఈ విజయం పట్ల యావత్ భారతదేశం సంతోషంతో పొంగిపోతోంది. 2023లో ఈ టోర్నీ తొలిసారిగా నిర్వహించగా, టైటిల్ గెలిచిన భారత -2025లోనూ టోర్నీలో విజేతగా నిలిచింది. మలేషియాలో జరిగిన ఈ ఐసీసీ ఈవెంట్ లో డిఫెండింగ్ చాంపియన్ హోదాలో బరిలో దిగిన టీమిండియా మహిళల జట్టు ఫైనల్లో దక్షిణాఫ్రికాను ఓడించి టైటిల్ నిలబెట్టుకుంది. ఈ విజయంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. మన నారీ శక్తి పట్ల అమితంగా గర్విస్తున్నానంటూ సోషల్ మీడియాలో పేర్కొన్నారు. “ఐసీసీ అండర్-19 మహిళల టీ20 వరల్డ్ కప్-2025లో విజేతలుగా నిలిచినందుకు భారత జట్టుకు అభినందనలు. అద్భుతమైన సమష్టి కృషి, మన పట్టుదల, దృఢ సంకల్పం ఫలితమే ఈ విజయం. ఔత్సాహిక క్రీడాకారులకు ఈ గెలుపు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది. టీమిండియా అమ్మాయిల జట్టు భవిష్యత్తులోనూ ఇలాంటి విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా

# కేంద్రం తీరుపై రాష్ట్రం సమాలోచన

**-బడ్జెట్ పద్దుల్లో మార్పులు చేర్పులు**
**- సంక్షోభంలో సంక్షేమం**



**హైదరాబాద్,**
కేంద్రం తీరును రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి నేతృత్వంలో అనేకసార్లు ఢిల్లీ వెళ్లి, శాఖల వారీగా కేంద్రమంత్రుల్ని కలిసి, కావల్సిన నిధుల గురించి లేఖలు ఇచ్చినా, కేంద్ర బడ్జెట్‌లో ఎక్కడా వాటి ప్రస్తావనే లేకపోవడాన్ని రాష్ట్ర మంత్రివర్గం తీవ్రంగా ఆక్షేపిస్తున్నది. ఈ దశలో రాష్ట్ర బడ్జెట్ కేటాయింపులపై ఆ ప్రభావం పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాష్ట్రానికి ఎఫ్ఆర్‌బీఎమ్ పరిమితి నిర్ధారణ, వెసులుబాటు కోసం కేంద్ర ప్రభుత్వం సంస్కరణల పేరుతో విధిస్తున్న షరతులపై ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి దృష్టి పెట్టారు. వాటి అమలు సాధ్యాసాధ్యాలు, ప్రజాస్పందనను అంచనా వేసే ప్రయత్నాలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ అమలుపైనే ఎక్కువ ఆశలు పెట్టుకున్నట్టు తెలుస్తుంది. ఈ పాలసీ మాత్రమే కేంద్రం షరతులకు లోబడి ఉన్నందున, నిధులు అధికమొత్తంలోనే వస్తాయని భావిస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా మహాలక్ష్మి స్కీం ద్వారా గృహిణుల ఖాతాల్లో నెలకు రూ.2,500 నగదు జమ, కౌలురైతులకు సంవత్సరానికి రూ.15వేలు, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12వేలు వంటి హామీలు అమలు చేయాల్సి ఉంది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చే ఆదాయం కూడా ఈ ఏడాది తగ్గుతుందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇందిరమ్మ ఇండ్లపై ఆ ప్రభావం పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాష్ట్రం పట్ల కేంద్రం తీరు స్పష్టమైపోవడంతో, తమ ఆదాయాన్ని తామే సృష్టించుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భావిస్తున్నారు. దీనికోసం అన్ని శాఖల్లో ప్రజలపై ఆర్థికభారాలు పడకుండా, ప్రత్యామ్నాయ ఆదాయ వనరులను అన్వేషించాలని శనివారం జరిగిన మంత్రుల సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి సూచించారని సమాచారం. ఈ నెలలో జరిగే రాష్ట్ర బడ్జెట్ సమావేశాల నాటికి శాఖల వారీగా సవరించిన అంచనాలను ఆర్థికమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు అందచేయాలని సూచించారు. అదే సమయంలో బ్యూరోక్రాట్ల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని చెప్పారు. కేంద్రం వైఖరిని కచ్చితంగా ప్రజల్లో చర్చకు పెట్టాలని సీఎం భావిస్తున్నారు. బీజేపీకి చెందిన 8 మంది ఎంపీలు, ఇద్దరు మంత్రులు ఉండికూడా రాష్ట్రానికి ఏం సాధించలేకపోయారనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలంటూ పార్టీ కేడర్‌కు దిశానిర్దేశం చేయాలని పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్‌కు దిశానిర్దేశం చేసినట్టు సమాచారం. దానిలో భాగంగానే ఆదివారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వం హైదరాబాద్‌లో మహాధర్నా నిర్వహించింది. దీన్ని క్షేత్రస్థాయికి తీసుకెళ్లి, బీజేపీ పక్షపాత ధోరణి, ఆపార్టీ మతోన్మాద ప్రమాదాన్ని అర్థమయ్యేలా చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

# ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం





**రాయపర్తి,2ఫిబ్రవరి,**
ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరపాటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభించారు. రాయపర్తి మండలం మైలారం గ్రామం మెయిన్ రోడ్డు ఎస్సార్ పెట్రోల్ పంప్ ఎదురుగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి సహాయ సహకారాలతో గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారుల నైపుణ్యతను వెలికి తీసేందుకు వారిలో సమైక్యత భావాన్ని పెంపాదించడానికి ఏర్పాటు చేసిన




క్రికెట్ టోర్నమెంట్ ను రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ మండల నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, మరియు గ్రామ పెద్దలు ఉప్పుగల్ల శ్రీనివాస్, పరుపాటి రాజిరెడ్డి, ఉప్పుగల్లు శ్రీనివాస్, గ్రామ యూత్ నాయకులు క్రికెట్ గవర్నమెంట్ మేనేజ్మెంట్ ఉల్లెంగల శ్రీను, బొమ్మినేని గౌతమ్ రెడ్డి నిర్వహణ కమిటీ నాయకులు, వివిధ మండలాలకు సంబంధించిన యువకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఫారెన్ కి శ్రీతేజ్..బన్నీ వాసు సంచలన నిర్ణయం



**హైదరాబాద్**
ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన 'పుష్పా -2 సినిమా రిలీజ్ సందర్భంగా హైదరాబాద్ సంధ్యా థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో బాలుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. అయితే ప్రస్తుతం శ్రీతేజ్ నగరంలోని కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. క్రమ క్రమంగా కోలుకోవడంతో చిన్నారిని పలువురు పరామర్శిస్తున్నారు. ఇప్పటికే దిల్ రాజు తో పాటు అల్లు అరవింద్ పరామర్శించారు. తాజాగా నిర్మాత బన్నీ వాస్ కిమ్స్ కి వెళ్లారు. చిన్నారి శ్రీతేజ్ను పరామర్శించారు. శ్రీతేజ్ ఆరోగ్యం కుదుటపడటంతో సంతోషం వ్యక్తం చేశారు. శ్రీతేజ్ కి ఇంకా మెరుగైన వైద్యం అందించడానికి ఫారెన్ తీసుకెళ్లాలని నిర్ణయించినట్లు బన్నీ వాస్ తెలిపారు. డిసెంబర్ 04న రాత్రి పుష్ప 2 సినిమా ప్రీమియర్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళా మరణించిన విషయం తెలిసిందే. చిన్నారి శ్రీతేజ్ కి తీవ్ర గాయాలయ్యాయి. ప్రస్తుతం కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు శ్రీ తేజ్.

# గచ్చిబౌలి కాల్పుల కేసులో కీలక విషయాలు



**హైదరాబాద్**
గచ్చిబౌలి కాల్పుల కేసులో కీలక విషయాలు వెలుగుచూశాయి. నిందితుడు ప్రభాకర్ గదిలో పోలీసులు మూడో గన్ స్వాధీనం చేసుకున్నారు. ప్రభాకర్ వద్ద 460 బుల్లెట్లు లభించాయి. బిహార్ నుంచి వీటిని కొనుగోలు చేసినట్లు సమాచారం. ప్రభాకర్ తన సాఫ్ట్ వేర్ స్నేహితుడి గదిలో ఉంటున్నట్లు గుర్తించారు. గతంలో ఓ కేసులో జైలుకు వెళ్లిన అతను తోటి ఖైదీని చంపేందుకు ప్లాన్ చేసినట్లు పేర్కొన్నారు.

# చారిత్రక సర్వే... తేలిన లెక్క..!

(మొదటి తరువాయి)

చేయాలనేదే తమ ఆకాంక్ష అని చెప్పారు. రాహుల్‌గాంధీ కోరిక మేరకు రాష్ట్రంలో సామాజక, కులగణన సర్వే చేపట్టామని వివరించారు. మన దేశంలో స్వాతంత్ర్యానికి పూర్వం నుంచి జనగణన జరుగుతున్నదన్నారు. అసలైన పేదలను గుర్తించేందుకు వీలుపడే కులగణన మాత్రం ఇంతవరకు జరగలేదని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, కులగణన చేయాలని అసెంబ్లీ తీర్మానించిందని చెప్పారు. బలహీనవర్గాల అభ్యున్నతికి అవసరమైన వివరాల సేకరణ కోసం కులగణన చేపట్టామని అన్నారు. సామాజిక కులగణన సర్వేలో 1,03,889 మంది ఎన్యుమరేటర్లు పాల్గొన్నారని చెప్పారు. రాష్ట్రంలోని 96.9 శాతం మంది అంటే 3.54 కోట్ల మంది సర్వేలో పాల్గొని తమ వివరాలను తెలియజేశారని మంత్రి తెలిపారు. 3.1 శాతం మంది అంటే 16 లక్షల మంది వివిధ కారణాల వల్ల తమ వివరాలను చెప్పలేదని వివరించారు. రాష్ట్ర మొత్తం జనాభా 3.70 కోట్లని చెప్పారు. ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ, ఉపాధి తదితర అంశాలపై సమగ్ర అధ్యయనం జరిగిందనీ, సర్వేను అడ్డుకోవాలని కొందరు ప్రయత్నించినా అధికారులు విజయవంతంగా పూర్తి చేశారని అభినందించారు. ఈ నెల 4న కులగణన నివేదికను రాష్ట్ర క్యాబినెట్ ముందు పెడతామనీ, అందులో చర్చించిన అనంతరం అదేరోజు అసెంబ్లీలో ప్రవేశపెడతామని చెప్పారు. సమాజంలో విప్లవాత్మక మార్పు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ముందుకు వెళ్తోందని గుర్తు చేశారు. మంత్రివర్గ ఉప సంఘం సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, దామోదర రాజనర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంపై యుద్ధమే

(మొదటి తరువాయి)

రాష్ట్రాలపై బీజేపీ వివక్ష చూపిస్తున్నదని విమర్శించారు. ఆదివారం హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద టీపీసీసీ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా భారీ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం సాక్షిగా తెలంగాణపై కేంద్రం వైఖరికి నిరసనగా ఆందోళన నిర్వహిస్తున్నామన్నారు. తెలంగాణ సంక్షేమం, అభివృద్ధి రాజకీయాలను పక్కన పెట్టి పార్టీలకు అతీతంగా కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర నిధులిచ్చే వరకు శాంతియుతంగా పోరాటం చేస్తామన్నారు. కేంద్ర మంత్రులకు రాష్ట్రాభివృద్ధి పట్టదా? అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం కోసం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు ఒంటరి పోరాటం చేస్తారని చెప్పారు. తెలుగింటి కోడలు నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ సమగ్రాభివృద్ధికి కాకుండా కేవలం రాజకీయ ప్రయోజనాలకే కేటాయించినట్టుగా ఉందని ఎద్దేవా చేశారు. తెలంగాణతోసహా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై బీజేపీ చూపిస్తున్న వివక్ష, రాజకీయ కక్షకు బడ్జెట్ కేటాయింపులే నిదర్శనమన్నారు. రాష్ట్రం నుంచి ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, ఎనిమిది మంది ఎంపీలు ఉంటే కేంద్రం తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చింది గాడిద గుడ్డేనని ఎద్దేవా చేశారు. 'దేశమంటే మట్టి కాదోరు దేశమంటే మనుషులోరు' తెలుగు గేయం వినిపించి తెలుగువారి ఆకాంక్షలకు, తెలుగునేల అభివృద్ధికి మొండిచేయి చూపించారని విమర్శించారు. బడ్జెట్ కేటాయింపులు ఢిల్లీ, బీహార్ ఎన్నికల కోసమే అన్నట్టుగా ఉన్నాయన్నారు.

**రాజకీయ అవసరాల కోసమే బడ్జెటా?**

రాజకీయ అవసరాల కోసం బీజేపీ కేంద్ర బడ్జెట్‌ను ఉపయోగించుకుంటూ రాష్ట్రాలను విడదీస్తూ జాతి సమగ్రతను పక్కన పెట్టిందని మహేష్‌కుమార్ విమర్శించారు. బడ్జెట్‌లో దేశ సమ్మిళిత వృద్ధిని కేంద్రం కొంచెం కూడా పట్టించుకోలేదన్నారు. బడ్జెట్ కేటాయింపులు తెలంగాణ పట్ల బీజేపీ కపట ప్రేమను చూపిస్తున్నాయన్నారు. అరకొర కేటాయింపులతో వికసిత్ భారత్ ఎలా సాధ్యం? అని ప్రశ్నించారు. దేశ జీడీపీలో 5.1 శాతం వాటా ఉన్న తెలంగాణకు 2.10 శాతమే తిరిగి వస్తున్నదని గుర్తు చేశారు. తెలంగాణ నుంచి జీఎస్టీ, ఇతర పన్నుల రూపంలో సుమారు రూ.లక్ష వేల కోట్లు వసూలు చేస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కనీసం రూ. 40 వేల కోట్లు తిరిగి ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. బడ్జెట్‌లో విభజన చట్టం హామీలకు, మెట్రో రెండో దశకు ఇతర అభివృద్ధి పనులకు కేటాయింపులు శూన్యమన్నారు. సబ్‌కాసాత్, సబ్ కా వికాస్ అని గొప్పలకు పోయే బీజేపీకి దేశంలో ఉన్న 140 కోట్ల ప్రజలు, వారి సమస్యలు కనపడకపోవడం విడ్డూరమన్నారు. 2025-26 బడ్జెట్ కేటాయింపులు చూసి తెలంగాణ ప్రజలు బీజేపీని ఎప్పటికీ క్షమించబోరని చెప్పారు.

**కలిసికట్టుగా పోరాడుతాం**

తెలంగాణ అభ్యున్నతికి రాజకీయాలకతీతంగా ప్రతి తెలంగాణ పౌరుడు ఏకతాటిపైకి రావాల్సిన అవసరముందని మహేష్‌కుమార్ నొక్కి చెప్పారు. కేంద్రం కక్ష పూరిత వైఖరికి నిరసనగా బీఆర్ఎస్, తెలంగాణవాదులు ముందుకు రావాలని కోరారు. తెలంగాణ పట్ల వివక్ష చూపిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా గల్లీ నుంచి పట్టణం వరకు జరిగే నిరసన కార్యక్రమాల్లో ప్రధాన మంత్రి, ఆర్థికమంత్రి, తెలంగాణ కేంద్ర మంత్రుల దిష్టి బొమ్మలను దగ్ధం చేయాలని పిలుపునిచ్చారు. ధర్నాలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, చిన్నారెడ్డి, ఎమ్మెల్యేలు శ్రీ గణేష్, ఈర్లపల్లి శంకర్, నాగరాజు, డీసీసీ అధ్యక్షులు రోహిన్‌రెడ్డి, కార్పొరేషన్ చైర్మెన్లు మెట్టు సాయికుమార్, మల్‌రెడ్డి రాంరెడ్డి, చల్ల నర్సింహారెడ్డి, రియాజ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు సునీతారావు, మీడియా కమిటీ చైర్మెన్ సామ రాంమోహన్‌రెడ్డి తదితరులున్నారు

# నేటి నుంచి ఎమ్మెల్సీ నామినేషన్లు

(మొదటి తరువాయి)

నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం గత నెల 29న షెడ్యూల్ విడుదల చేయగా, నేడు నోటిఫికేషన్ జారీ చేయనుంది. నల్లగొండ కలెక్టరేట్‌లో కలెక్టర్ ఇలా త్రిపాఠి రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తూ ఈ నెల 10 వరకు ఉదయం 11 నుంచి మధ్యా హ్నం మూడు గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నా రు. ఉమ్మడి మూడు జిల్లాల పరిధిలోని అభ్యర్థులు నల్లగొండలో నామినేషన్లు వేయనున్నారు. ఈ నెల 11న స్క్రూటినీ, 13న ఉపసంహరణ, అనంతరం 27న పోలింగ్ నిర్వహించి, మార్చి 3న ఫలితాలను లెక్కించనున్నారు. దీనికి సంబంధించి ఎన్నికల యంత్రాంగం జిల్లాలో 200 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా, ఆయా పోలింగ్ కేంద్రాల్లో 24,905 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కు ను వినియోగించుకోనున్నారు. నల్లగొండలోనే ఓట్ల లెక్కింపు.. నల్లగొండ ఆర్జాలబావిలోని గిడ్డంగుల సంస్థ గోదాము లో కౌంటింగ్‌కు ఏర్పా ట్లు చేస్తున్నారు. ఉ మ్మడి వరంగల్ %-% ఖమ్మం-నల్లగొండ జిల్లాల్లో మొత్తం 12 జిల్లాలుండగా నల్లగొండ కలెక్టర్ ఆర్వోగా, ఇతర జిల్లాల కలెక్టర్లు ఏఆర్వోలుగా వ్యవహరించనున్నారు. మొత్తం 24,905 మంది ఉపాధ్యాయులుండగా, నల్లగొండలో 4,48 3, సూర్యాపేటలో 2,637, యాదాద్రిలో 921, సిద్దిపేటలో 163, జనగామలో 921, హనుమకొండలో 5,098, వరంగల్‌లో 2,225, మహబూబాబాద్‌లో 1,618, భూపాలపల్లి లో 323, ములుగులో 612, భద్రాద్రిలో 1,949, ఖమ్మంలో 3,955 మంది ఉన్నారు.

# రేపు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం

(మొదటి తరువాయి)

ఆయన పేర్కొన్నారు.ఈ మేరకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ప్రత్యేకంగా లేఖలు పంపినట్టు తెలిపారు. బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ ఉపకులాల వర్గీకరణ తదితర అంశాలపై నిర్వహించనున్న ఈ ప్రత్యేక సమావేశాలను ఒక్కరోజులోనే ముగించనున్నారు.

**7న రాష్ట్ర బడ్జెట్?**

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలను ఈ నెల 15 నుంచి నిర్వహించే అవకాశం ఉన్నట్టు తెలిసింది. బడ్జెట్ సమావేశాల తొలిరోజున గవర్నర్ ప్రసంగం ఏర్పాటు చేయనున్నట్టు సమాచారం. అనంతరం 17న రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్టు తెలిసింది. అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం ఒకట్రెండు రోజులపాటు సమావేశాలు నిర్వహించి, సభను వాయిదా వేస్తారని, పద్దులపై చర్చ, ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ వంటివాటిని మార్చి రెండో వారంలో చేపడతారని తెలిసింది. బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత, ద్రవ్య వినిమయ బిల్లును ఆమోదించే మధ్యకాలంలోనే రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలను నిర్వహిస్తుందని చెప్తున్నారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కూడా ఇదే నెలలో పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ నెల 15లోగా పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉన్నదని తెలిపారు. ఈ నేపథ్యంలో బడ్జెట్‌కు ఒక రోజు ముందుగాని, వెనుక గాని పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నదని భావిస్తున్నారు.

# చైనా, కెనడా, మెక్సికోలపై అదనపు టారిఫ్‌లు !

(మొదటి తరువాయి)

అమల్లోకి రానున్నాయి. అమెరికన్లను రక్షించేందుకు ఈ టారిఫ్‌లు తప్పవని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. ఫెంటనిల్ అక్రమ తయారీ, ఎగుమతులపై మరిన్ని చర్యలు తీసుకోవాలని చైనాను కోరారు. అలాగే అమెరికాలోకి అక్రమంగా ప్రవేశించే వారి సంఖ్యను కెనడా, మెక్సికోలు తగ్గించాలని ట్రంప్ పేర్కొన్నారు. చైనా నుండి వచ్చే దిగుమతులన్నింటిపై 10శాతం, అలాగే చైనా మెక్సికో, కెనడాల నుండి వచ్చే దిగుమతులపై 25శాతం సుంకాలు విధించడానికి గానూ ఆర్థిక అత్యవసర పరిస్థితిని ట్రంప్ ప్రకటించారు. కెనడా నుండి చమురు, ఖనిజ వాయువు, విద్యుత్‌లను దిగుమతి చేసుకుంటారు. వాటిపై పది శాతం చొప్పున పన్ను విధించనున్నారు. ఇతర దేశాలు తీసుకునే ప్రతీకార చర్యలకు వ్యతిరేకంగా అమెరికా వసూలు చేసే రేట్లను పెంచే యంత్రాంగం కూడా ట్రంప్ ఉత్వర్వుల్లో వుంది. దీంతో మరింత తీవ్రమైన ఆర్థిక అంతరాయం తలెత్తే పరిస్థితులపై ఆందోళనలు వ్యక్తమవుతున్నారు.

ఈ చర్యలతో సుదీర్ఘంగా మిత్రపక్షాలుగా వున్న దేశాలతో వాణిజ్య యుద్ధానికి పురి గొల్పినట్లైంది. అలాగే ఎన్నికల సమయంలో ట్రంప్ హామీ ఇచ్చిన మేరకు నిత్యావసరాల ధరలు, గ్యాసోలిన్, ఇళ్ల నిర్మాణం, ఆటోలు, ఇతర వస్తువుల ధరలు తగ్గుతాయని ప్రజలు ఆశపడ్డారు. కానీ ట్రంప్ తాజా చర్యలతో వారి ఆశలపై నీళు చల్లినట్లైంది. ఈ టారిఫ్‌లు ఇలాగే కొనసాగితే ద్రవ్యోల్బణం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆర్థిక వృద్ధికి అంతరాయం కలుగుతుందని, పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారే అవకాశముందని భయపడుతున్నారు. కాగా ఈ చర్యల వల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థకు జరిగే నష్టంపై యేలే లోని బడ్జెట్ ల్యాబ్ విశ్లేషణ జరిపింది. సగటు అమెరికన్ కుటుంబం ఈ పన్నుల వల్ల తన ఆదాయంలో 1170డాలర్ల మేరకు నష్టపోతుందని పేర్కొంది. వృద్ధిరేటు మందగిస్తుందని, ద్రవ్యోల్బణ పరిస్థితులు మరింత పెచ్చరిల్లుతాయని, ఇతర దేశాలు తీసుకునే ప్రతీకార చర్యలతో పరిస్థితి మరింత దిగజారు తుందని పేర్కొంది. డెమోక్రాట్లు కూడా తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేశారు. ట్రంప్ తీసుకున్న చర్యల ఫలితమే రాబోయే పరిస్థితులని హెచ్చరించారు.

# ఒక్క మురికివాడను కూల్చం..

(మొదటి తరువాయి)

వెసులుబాట్లు కల్పిస్తామని ఢిల్లీలోని ఆర్కే పురంలో ఆదివారంనాడు జరిగిన ర్యాలీలో మోడీ పేర్కొన్నారు. అలాగే ప్రస్తుతం ఢిల్లీలో అమలులో ఉన్న ప్రజాసంక్షేమ పథకాలన్నింటికీ తాము కొనసాగిస్తామని ఢిల్లీ ప్రజలకు మోడీ భరోసా ఇచ్చారు. ప్రజాప్రయోజనాలకే తాము పెద్దపీట వేస్తామని, ప్రజలకు ప్రయోజనం చేకూర్చే ఏ పథకాన్ని కూడా అధికారంలోకి వచ్చిన తర్వాత ఆపేసే ప్రసక్తి ఉండదని చెప్పారు. పూర్వాంచల్, బిహారీ కమ్యూనిటీల నుంచి తనకు పెద్ద సంఖ్యలో మెసేజ్‌లు వచ్చినట్టు చెప్పారు. "వారి మనోభావాలను నేను అర్థం చేసుకోగలను. నేను కూడా పూర్వాంచల్ ఎంపీనే. కోవిడ్ సమయంలో వారి పట్ల కొన్ని పార్టీలు అనుచితంగా వ్యవహరించాయి. ఢిల్లీలోని బలవంతంగా పంపేశారు. కానీ బీజేపీ ప్రభుత్వం పూర్వాంచల్, బీహార్ ప్రజలకు ఎప్పుడూ బాసటగా ఉంటుంది" అని అన్నారు. కేంద్రంలో బిజెపి మూడోసారి దేశానికి తాను సేవలందిస్తున్నానంటే దేశంలోని మహిళల ఆశీర్వాదమే కారణమని అన్నారు. మోడీ ఇచ్చే ప్రతి హామీలోనూ మహిళలకు కీలక భూమిక ఉంటుందని స్పష్టంచేశారు. కాంగ్రెస్, ఆప్ పార్టీల అవినీతిపై మోడీ విమర్శలు గుప్పించారు. అవినీతిలో రెండూ ఒకటేనని విమర్శించారు. ప్రజలు సంపాదించుకునే దానిపై మాజీ ప్రధానులు జహహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ భారీగా పన్నులు వడ్డించే వారని, కానీ తమ ప్రభుత్వం పన్నుభారాన్ని సులభతరం చేసిందని వివరించారు. ఢిల్లీని ఆప్ ప్రభుత్వం నుంచి విముక్తి చెప్పాలని కార్యకర్తలందరినీ కోరుతున్నానని మోడీ తెలిపారు.

# బీసీ మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలి

(మొదటి తరువాయి)

ఆర్. కృష్ణయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రొఫెసర్ జయశంకర్ ప్రాంగణంలో బీసీ జాక్ జిల్లా అధ్యక్షులు సుందర్ రాజ్ యాదవ్ అధ్యక్షతన 'బీసీల రాజకీయ యుద్ధభేరి' బహిరంగ సభను నిర్వహించారు. ఈ సభలో కృష్ణయ్య మాట్లాడుతూ.. బీసీలు ఉద్యమ పంథా మార్చాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. జాట్‌లు చేసిన ఉద్యమంతో వారికి రిజర్వేషన్లు దక్కాయన్నారు. అగ్ర కులాల లెక్కలు లేకున్నా రిజర్వేషన్లు పెట్టి వారికి అమలు చేస్తుంటే కోర్టులు జోక్యం చేసుకోవడం లేదని తెలిపారు. బీసీలకు రిజర్వేషన్లు అమలు చేస్తుంటే నిలిపివేస్తున్నాయన్నారు. రాజ్యాంగాన్ని మార్చైనా బీసీలకు రిజర్వేషన్లను పెంచాలని, లేదంటే సుప్రీంకోర్టు తన నిర్ణయాన్నైనా మార్చుకోవాలని కోరారు. ఐక్యంగా తెగించి పోరాడితే బీసీలకు రిజర్వేషన్లు పెరుగుతాయన్నారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లను పెంచకపోతే రాష్ట్రం రణరంగమవుతుందని హెచ్చరించారు. ఒకవైపు ఉద్యమం చేస్తూనే మరోవైపు పిల్లల్ని బాగా చదివించాలన్నారు. 75 ఏండ్లలో బీసీ ముఖ్యమంత్రి ఒక్కరూ కాలేదన్నారు. తమిళనాడులో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలు చేయడం లేదు : రాజ్యసభ సభ్యులు విల్సన్ తమిళనాడులో 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌ను అమలు చేయడం లేదని రాజ్యసభ సభ్యులు విల్సన్ తెలిపారు. దేశంలో తమిళనాడులో మాత్రమే 69 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తున్నామని తెలిపారు. 50 శాతం బీసీలకు, 18 శాతం ఎస్సీలకు, 1 శాతం ఎస్టీలకు రిజర్వేషన్లను అమలు చేస్తున్నామన్నారు. జనాభా దామాషా పద్ధతిలో రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2, 3 శాతం జనాభా లేని కులాలకు 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. మనం మేల్కొవాలని, సమయం ఆసన్నమైందని, మీరంతా ఢిల్లీకి వచ్చి కేంద్రానికి హెచ్చరిక చేయాలని తెలిపారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.. రాష్ట్రంలో అమలవుతున్న 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పట్టభద్రులు, టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులకే ఓటు వేయాలని పిలుపునిచ్చారు. కులగణనలో బీసీల లెక్క తేలినందున రాజ్యాధికారం కోసం బీసీలు ఐక్యంగా పోరాటం చేయాలన్నారు. ఈ సభలో బీసీ మండల్ మనుమడు ప్రొఫెసర్ సూరజ్ మండల్, బీసీ మేధావుల ఫోరం కన్వీనర్, పూర్వ ఐఏఎస్ అధికారి టి. చిరంజీవులు, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, జమాతే ఇస్లామి తెలంగాణ అధ్యక్షులు ఎంకేఎం జాఫర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు క్రిష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాందేవ్ బాబాకు కేరళ కోర్టు షాక్

(మొదటి తరువాయి)

ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రకటనలు, తప్పుడు ప్రచారాల నేపథ్యంలో కేరళ డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ కేసు నమోదు చేశారు. దీనిపై పాలక్కాడ్ జిల్లా కోర్టు విచారణ నిర్వహిస్తోంది. ఈ నెల 1న విచారణకు హాజరు కావాలని న్యాయస్థానం ఆదేశించగా వారిద్దరూ హాజరు కాలేదు. దీంతో బాబా రాందేవ్, బాలకృష్ణలపై కోర్టు తాజాగా అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. ఈ నెల 15న తిరిగి విచారణ చేపట్టనున్నట్టు వివరించింది. విచారణకు హాజరు కోసం ఇద్దరిపై అరెస్టు వారెంట్ జారీ చేసింది. ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా వాణిజ్య ప్రకటనల నేపథ్యంలో ఇప్పటికే పతంజలికి చెందిన 10 దివ్య ఫార్మసీ ఉత్పత్తుల తయారీ లైసెన్స్ రద్దయిన విషయం తెలిసిందే. ఆయుర్వేద ఉత్పత్తులతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారంటూ రాందేవ్ బాబాపై దేశంలోని పలు వైద్య సంఘాలు ఇప్పటికే ఆగ్రహాన్ని వ్యక్తం చేసిన విషయం విదితమే. తాజాగా కోర్టు తీర్పుతో మార్కెట్‌లోనూ పతంజలి విశ్వసనీయత దెబ్బతిని నష్టపోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు

# 15లోగా పంచాయతీ ఎన్నికల షెడ్యూల్

(మొదటి తరువాయి)

ఆయన తనను కలిసిన నేతల తో మాట్లాడారు. ఈ నెల 15లోగా ఎ న్నికల నోటిఫికేషన్ రానున్నదని తెలిపారు.ఇందుకు కార్యకర్తలు, నాయకు లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలపై ఇప్పటివరకు జోరుగా సాగుతున్న ఊహాగానాలకు మంత్రి వ్యాఖ్యలు ఊతమిచ్చినట్లయింది. 10లోగా నోటిఫికేషన్ ఇచ్చి 15న షెడ్యూల్ ప్రకటిస్తారనే ప్రచారం జరుగుతున్నది. పంచాయతీ ఎన్నికలు మార్చి మొదటి వారంలో జరిగే అవకాశం ఉన్నదని భావిస్తున్నారు.

## సంపాదకీయం

# మౌని అమాస మహావిషాదంలో కుంభమేళా

అది ఊహించని విషాదమేమీ కాదు. దానిపై ఏలిన వారి వాదనలూ, విన్యాసాలు కూడా ఊహించదగినవే. మహా కుంభమేళా గురించి సాగిన మహా హడావుడి ప్రచారంతో పోలిస్తే అక్కడ ముప్పై మంది బలైన తర్వాత రాజ్యమేలుతున్న మౌనం అలవాటైందే. పదిహేను కోట్ల మంది పుణ్యస్నానం చేయడానికి వస్తారని ఊదరగొట్టిన పాలకులు అంత మంది ప్రజల భద్రత కోసం ప్రత్యేకంగా ఎలాంటి ఏర్పాట్లు చేశారనేదానికి మాత్రం సమాధానం లేదు. ట్రాఫిక్, మంచినీరు, రాకపోకలు, పారిశుధ్యం ఏ విషయంలోనూ కోట్ల మందికి అవసరమైన ఏర్పాట్లు అక్కడ లేవు. వారు కోరుకున్నట్టు స్నానాలు చేయడం పెద్ద సవాలుగా మారింది. విఐపిలకు మాత్రం పవిత్ర జలాలలో మునకలు వేసేందుకు కావలసినంత వసతి కల్పించారు. వారి కోసం విస్తారమైన సహాయక వ్యవస్థ ఏర్పాటు చేశారు. వారికి ఎలాగూ సమస్య వుండదు గాని భద్రత అవసరమైంది సామాన్య యాత్రీకులకే. తొక్కిసలాటల్లో చిక్కేది, ప్రాణాలు కోల్పోయేది వారే. ప్రయాగరాజ్‌గా పేరు మారిన అలహాబాద్ త్రివేణీ సంగమంలో మౌని అమావాస్యనాడు జరిగిన ఘోర విషాదం అందుకు భిన్నమైంది కాదు. మృతి చెందిన వారి కుటుంబాలకు 25 లక్షల చొప్పున సహాయం ప్రకటించడం తప్ప లోతైన పరిశీలన గానీ కనీస ఆత్మ విమర్శ గానీ లేవు. సర్కారు సంగతి అలావుంచితే బడా మీడియాలో పెద్ద భాగం కూడా ఇదే తంతు. అదే రోజున అమిత్ షా స్నానం ఈవెంట్‌ను గొప్పగా చెప్పిన మీడియా ఈ విషాదం తీవ్రతను దాని వెనక వైఫల్యాలను నివేదించడంలో విఫలమైంది లేదా దాటవేసింది. ఇంకా దారుణమేమంటే ఈ రోజున ప్రాణాలు పోగొట్టుకున్నవారు నేరుగా స్వర్గానికి, వైకుంఠానికి పోతారని కూడా ప్రచారాలు సోషల్ మీడియాలో నడుస్తున్నాయి. పురాణ సంబంధమైన విషయాల రచనలో సిద్ధహస్తుడైన దేవదత్తుని పట్నాయక్ దీనిపై వ్యాఖ్యానిస్తూ విశ్వాసం అనేది ఎలాంటి విషాదానికైనా భాష్యం చెప్పగలదని అన్నారు. ఎందుకంటే త్రివేణీ సంగమంలో ఈ కుంభమేళా వెనక నమ్మకమే అది. దేవదానవులు సముద్రాన్ని మధించి అమృతం సంపాదించినప్పుడు కొన్ని చుక్కలు త్రివేణీ సంగమంలో కలిశాయి గనక అది పవిత్ర ప్రదేశమైందంటారు భక్తులు. త్రివేణీ అంటూ మూడు నదులను సూచిస్తున్నా సరస్వతీ నది ఉనికి ఇప్పటికీ అగోచరమే. కాకపోతే మీడియా విస్తరణ కారణంగా క్రమేణా ఇలాంటి క్రతువులు భారీ ఈవెంట్లుగా మారిపోయాయి.

### అఘోరాల అఖడాల హడావుడి

పన్నెరడేళ్లకు ఒకసారి జరిగే పుష్కరాలు 12 గడిస్తే అంటే 144 ఏళ్లకు ప్రత్యేక మహా కుంభమేళాలో పాల్గొనడం పూర్వ జన్మ సుకృతం తప్ప మరొకటి కాదనే ప్రచారాలు ఉధృతంగా నడిచాయి. అందులోనూ మౌని అమావాస్య మరింత ప్రత్యేకమన్నారు. ఈ సహస్రాబ్ది ప్రారంభంలో 2001లో కుంభమేళా నాటికే మీడియా సందడి మిన్నంటింది. అప్పుడే నగ నాగ సాధువులు ప్రత్యేకాకర్షణగా మారిపోయారు. పత్రికల నిండా, చానళ్ల ప్రసారాలలో వారే. హిందీ మీడియాలో ఇది మరెన్నో రెట్లు అధికంగా వుంటుంది. నాగ సాధువులు శంకరాచార్యుడు ఎప్పుడో స్థాపించిన శాఖకు చెందిన వారుగా చెబుతుంటారు. వారికోసం కేటాయించిన స్థలాలనే ఆఖడాలు అంటారు. కుంభమేళాలలో ఇలాంటి అఖాడాలు అనేకం వుంటాయి. యు.పి ప్రభుత్వం కుంభమేళాలో మత సమ్మేళనం (పార్లమెంటు) కూడా జరపుతారు. యు.పి ప్రభుత్వం ఇందుకు స్థలం కేటాయించడం గతంలోనే వివాదమైంది.

### భక్తితో పాటు భంగు కూడానా?

ఈ సాధువుల్లో ఎవరు ఎక్కువ, ఏ బృందం ముందు, ఎవరు వెనక వంటి అంశాలపై తగాదాలు కూడా జరుగుతుంటాయి. విదేశాల నుంచి వచ్చేవారికి ప్రత్యేక ప్రచారం, హైప్ వుంటాయి. భక్తి భజనలతో పాటు భంగు వంటివి కూడా ఇక్కడ యథేచ్ఛగా సేవిస్తుంటారని అంతర్జాతీయ మీడియా కథనాలు చెబుతుంటాయి. క్రమం తప్పకుండా వాటిని చిత్రించేందుకే తాను కుంభమేళాకు వస్తుంటానని ఫ్రెంచి ఫోటోగ్రాఫర్ ఒకరు ప్రకటించారు. అసలు తాను వచ్చేదే అందుకోసమని ముంబాయికి చెందిన నరేంద్ర మీడియాతో చెప్పారు. గతంలోనైతే నిర్మోహి అఖడాకు చెందిన తాతంబరి బాబా ఫోకస్ పొందారు. దేశీయ సాధువులకు తోడు మామూలు సన్యాసులు కూడా వస్తారు. వీరందరితో ప్రయాగ రాజ్ ముందే కిక్కిరిసిపోయింది. మొబైల్ ఫోన్లు, ఇంటర్‌నెట్లు విచ్చలవిడిగా వ్యాపింపచేసే సందేశాలు సమాచారాలతో మొదలు పెట్టినా త్వరగానే వాటికి అంతరాయం ఏర్పడిందట. ప్రత్యేకించి జియో ఎయిర్‌టెల్ నెట్‌వర్క్‌లు గంటల తరబడి పనిచేయలేదట. ఒకవైపు అమావాస్యరోజు స్నానం చేస్తేనే పుణ్యం అత్యధికంగా వస్తుందనే నమ్మకం, మరోవైపు కదలలేని తొక్కిడి, ఇంకోవైపు ట్రాఫిక్ ఆంక్షలు, సమాచారం తెలుసుకోలేని ప్రతిష్టంభన వీటన్నిటి మధ్యన ఈ విధమైన విషాదాలు జరడగంలో ఆశ్చర్యం ఏముంది? అసలు ఎంతమంది చనిపోయారనే దానిపైన కూడా కనీస స్పష్టత లేకపోయింది. ఇక తమవారు ఏమైపోయారనే భయాందోళనలు మరింత ఒత్తిడి పెంచుతాయి.

### నిజంగా జరిగిందేంటి?

వి.ఐ.పి ల తాకిడి మధ్య ట్రాఫిక్‌ను క్రమబద్ధం చేసే పేరుతో అలాగే ఆపి వుంచి, తర్వాత అందరిని ఒకే చిన్న వంతెన మీదుగా వదలడంతో ఈ దారుణం జరిగిందని ప్రాథమిక నివేదికలు చెప్పాయి. 28 చిన్న చిన్న వంతెనలను ఒకేసారి రాకపోకలు నిలిపేశారు. దాంతో లక్షల కోట్ల యాత్రీకులు చిన్న చిన్న రోడ్లపై పడ్డారు. ఆ తొక్కిసలాటలో వారు గంగా నదిని దాటడం అసంభవమే అయింది. దానికి తోడు జనవరి 28న అంటే అమావాస్య రోజున పోలీసులు విచక్షణా రహితంగా ఎటు పడితే అటు తోసేయడం, అడ్డుకోవడం ఉద్రిక్తత పెంచింది. ఉదయం మొదలైన ఈ ఒత్తిడి రాత్రి వేళకు పరాకాష్టకు చేరి మహోపద్రవంగా మారింది. సంధ్య వాలుతున్న కొద్ది అమావాస్య తిథి ఘడియలు వస్తున్నాయని లౌడ్ స్పీకర్లలో ప్రకటనలు మార్మోగాయి. నిజంగా స్నానం చేయవలసింది తెల్లవారుఝామున అని అనుభవజ్ఞులైన పెద్దవారైన యాత్రీకులు చెబుతుండడంతో లక్షల మంది నదీ తీరంలోనే నిద్ర పోయారు. తెల్లవారగానే లేచి నదిలో మునగాలని వారి ఆలోచనగా వుండింది. అయితే అర్ధరాత్రి 1.30 సమయంలో నదీ తీరానికి కొత్తగా యాత్రీకుల బృందం ఒకటి వచ్చింది. వారి రాకతో వచ్చిన తొక్కిడి ఒకటైతే వెంటనే పోలీసులు వారిని ఇరుకైన సందుల్లోకి తోయడం మొదలెట్టారట. ఈ పరస్పర తోపులాటలో గందరగోళం అయోమయం తాండవించాయి. క్రమేణా ఇది అందరిలో భయాందోళనలకు, కంగారుకు కారణమైంది.అంత పెద్ద యాత్రీకుల బృందాలను పోలీసులు తోసేస్తుంటే వారు ముందుకు వచ్చినప్పుడు అక్కడ నిద్రపోతున్న వేల లక్షల మంది భక్తుల గతి ఏమయ్యేట్టు? అసహాయంగా వారిలో అనేకులు ప్రాణాలు కోల్పోయారు.

# అమెరికాకు దడ పుట్టించిన డీప్ సీక్ !



తెలివి ఒకడబ్బ సొమ్ము కాదు, పశ్చిమ దేశాల, తెల్ల తోళ్ల గుత్త అసలే కాదు. రక్షణాత్మక చర్యలతో తన ప్రత్యర్థులను అణచివేయాలని ఎవరైనా ఎంతగా ప్రయత్నిస్తే అంతగా ప్రతిఘటనే కాదు, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో కూడా సవాలు విసురుతాయని గతంలో అణుబాంబులు, ఖండాంతర క్షిపణుల వరకు నిరూపించాయి. తాజాగా చైనా డీప్ సీక్ కృత్రిమ మేథ యాప్ పెను సంచలనం సృష్టిస్తోంది. ప్రత్యేకించి అమెరికా వెన్నులో దడ పుట్టిస్తోంది. అమెరికా, దాని అనుంగు దేశాల్లో ప్రభుత్వ శాఖలు, భారీ సంఖ్యలో కంపెనీలు ఆ యాప్‌ను తమ ఫోన్లు, కంప్యూటర్లలో పెట్టుకోవద్దని, దాని సేవలను వినియోగించవద్దని ఆంక్షలు విధిస్తున్నట్లు వార్తలొస్తున్నాయి. చైనా సాంకేతికంగా ముందుకు పోకుండా అడ్డుకొనే క్రమంలో జో బైడెన్ 2022లో తెచ్చిన చిప్స్ చట్టం ప్రకారం డ్రాగన్ దేశానికి ఎలాంటి పరిజ్ఞానం, చిప్స్‌ను అందనివ్వకూడదు. ఒక వేళ ఇతర దేశాలు ముందుకు పోతే వాటి మీద కూడా ఆంక్షలు విధిస్తామని బెదిరించిన సంగతి తెలిసిందే. ఇప్పుడవి దానికే ఎదురు తన్నుతున్నాయి. రక్షణాత్మక చర్యలకు ఎవరు పాల్పడినా అదే జరుగుతుంది. తగిన ప్రోత్సాహం, అవకాశాలను కల్పించాలేగానీ ఎవరైనా అద్భుతాలు సృష్టించగలరని ప్రత్యేకించి చైనా ఇప్పటికే నిరూపించింది. ఈ రంగంలో చైనా కంపెనీ విడుదల చేసిన డీప్ సీక్-ఆర్‌ఐ యాప్ పెను సంచలనం సృష్టించటమే కాదు, అమెరికా కంపెనీల వాటాల ధరలు పతనమై దాని చరిత్రలో లేని విధంగా దాదాపు లక్ష కోట్ల డాలర్లు (96,900) నష్టపోయేందుకు దోహదం చేసింది. పది సంవత్సరాల క్రితం అమెరికా ఓపెన్ ఎ.ఐ కంపెనీ (చాట్ జిపిటి సృష్టికర్త) నాలుగున్నర వేల మంది సిబ్బంది, 660 కోట్ల డాలర్ల పెట్టుబడితో ప్రారంభమైంది. అదే చైనా డీప్ సీక్ 200 మంది సిబ్బందితో ప్రారంభమై రెండు సంవత్సరాలు కూడా నిండలేదు. కోటి డాలర్లలోపు ఖర్చుతోనే యాప్‌ను అభివృద్ధి చేసినట్లు ది కొబెఇసీ న్యూస్‌లెటర్ స్థాపకుడు ఆడమ్ కొబెఇసీ ఎక్స్‌లో పేర్కొన్నాడు. ఈ రెండు కంపెనీలు ఇప్పుడు ఎలా పోటీబడుతున్నాయో చూడండని పేర్కొన్నాడు. ఒక్క ఎన్విడియా కంపెనీ వాటాల ధరలే 60 వేల కోట్ల మేర నష్టపోయాయి. ఆ కంపెనీ సిఇఓ 2,100, ఒరాకిల్ అధిపతి సంపద 2,760 కోట్ల డాలర్లు నష్టపోయారు. అమెరికా స్టాక్ మార్కెట్ చరిత్రలో ఇంత నష్టం ఇదే ప్రథమం. దాని మీద ఇప్పుడు కనీవినీ ఎరుగని రీతిలో సైబర్ దాడులు జరుగుతున్నాయి. అమెరికా కంపెనీలు ఒక యాప్‌ను తయారు చేసేందుకు పది కోట్ల డాలర్లు ఖర్చు చేస్తే చైనా కంపెనీ కేవలం 60 లక్షల డాలర్లతో వాటికి దీటైనదాన్ని రూపొందించింది. ఆధునిక చిప్‌లను, వాటిని తయారు చేసే యంత్రాలను చైనా కంపెనీలకు విక్రయించరాదని అమెరికా ఆంక్షలు విధించిన తరువాత డీప్ సీక్ తన సత్తా చాటింది. చిత్రం ఏమిటంటే అమెరికాకు చెందిన ఎన్వీడియా కంపెనీ తన దగ్గర పాత తరం హెచ్ 800 రకం చిప్స్‌ను రెండు వేలు కొనుగోలు చేసి వాటిని వినియోగించామని డీప్ సీక్ ఇంజనీర్లు వెల్లడించారు. అందువలన చైనాకు ఆధునిక పరిజ్ఞానం అందకుండా మడిగట్టుకొని మంత్రాలు వేసిన వారు ఇప్పుడేం చేస్తారన్నది ప్రపంచానికి ఆసక్తి కలిగించే అంశం. చివరికి రద్దును అమ్మాలన్నా చైనా గనుక కొనుగోలుకు ముందుకు వస్తే ధనిక దేశాల కంపెనీలు భయపడే స్థితి వచ్చింది. ఇంత తక్కువ ఖర్చుతో చైనా యాప్‌లు తయారు చేస్తున్నపుడు వందల కోట్ల డాలర్లు ఖర్చు చేయటం అవసరమా అని అమెరికన్లలో సందేహాలు తలెత్తాయి. తాజా యాప్‌ను విడుదల చేయక ముందే అంటే జనవరి ప్రారంభం నుంచి డీప్ సీక్ కంపెనీ మీద సైబర్ దాడులు ప్రారంభమయ్యాయని చైనా భద్రతా సంస్థ ఎక్స్ లాబ్ వెల్లడించింది. అమెరికా, సింగపూర్, నెదర్లాండ్స్, జర్మనీ చివరికి చైనాలో చిరునామాలు కలిగిన సంస్థలు వేల సంఖ్యలో దాడులు జరుపుతున్నాయని, రానున్న రోజుల్లో ఇంకా పెరగవచ్చని కూడా హెచ్చరించింది. ఈ దాడులు జరుగుతుండగానే జనవరి 28వ తేదీన డీప్ సీక్-ఆర్‌ఐ మోడల్ యాప్‌ను మార్కెట్లో ప్రవేశపెట్టింది. ఇది అమెరికన్ ఏఐకి హెచ్చరిక అని అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వర్ణించినట్లు సమాచారశాఖ మంత్రి కరోలిన్ లీవిట్ పేర్కొన్నారు. చైనా యాప్ విడుదలకు వారం రోజుల ముందు డోనాల్డ్ ట్రంప్ స్టార్‌గేట్ పేరుతో సాంకేతిక రంగంలో తనకు అనుకూలమైన కొందరిని సమావేశపరచి కృత్రిమ మేథ, సంబంధిత రంగాలకు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 500 బిలియన్ డాలర్ల మేర ప్రాథమిక సదుపాయాలను కల్పించనున్నట్లు, అది సాంకేతిక రంగ భవిష్యత్‌కు తోడ్పడుతుందని ప్రకటించాడు. చైనాకు అడ్డుకట్ట వేసేందుకు కన్న కలలను అదే చైనా వారం రోజుల్లోనే ఆటతీరునే మార్చి వేస్తుందని ట్రంప్ ఊహించలేకపోయాడు. నిజానికి ఇతర చైనా కంపెనీలు ప్రపంచానికి సుపరిచితం తప్ప డీప్ సీక్ గురించి పెద్దగా తెలియదు. అలాంటి కంపెనీ అమెరికా సాంకేతిక రంగాన్ని, ఖరీదైన ట్రంప్ పథకాలను ఒకేసారి దెబ్బతీసింది. తొలిసారి అధికారానికి వచ్చినపుడు ట్రంప్, తరువాత జోబైడెన్ కూడా సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక యంత్రాలు చైనాకు అందకుండా చూసేందుకు చేయని ప్రయత్నం లేదు. ఈ నేపథ్యంలో అనేక రంగాల్లో చైనా ముందున్నప్పటికీ మైక్రో చిప్స్, ఏఐ రంగంలో వెనుకబడి ఉందని వెంటనే అమెరికాను అధిగమించటం జరిగేది కాదని అనేక మంది భావిస్తున్న తరుణంలో అది వాస్తవం కాదని స్పష్టం చేసింది, ఇప్పటికే చిప్స్ తయారీకి శ్రీకారం చుట్టిన చైనా ఆ రంగంలో కూడా త్వరలో తన సత్తా నిరూపించటం ఖాయం. ఏఐలో సంచలనాలు సృష్టించిన చాట్ జిపిటిని రూపొందించిన ఓపెన్ ఏఐ సంస్థ మరికొన్నింటిని పెంపొందించటానికి ట్రంప్ స్టార్‌గేట్ పేరుతో ఈ మొత్తాన్ని ఖర్చు చేసేందుకు పూనుకున్నాడు. ఈ రంగంలో అతిపెద్ద సంస్థలైన గూగుల్, మేటా, ఇతర పెద్ద సంస్థలను దీన్నుంచి మినహాయించాడు. చాట్ జిపిటిపై ప్రతి ఖాతాదారు మీద నెలకు రెండు వందల డాలర్లు ఖర్చు అవుతున్నదని, నష్టాల్లో ఉన్నట్లు ఓపెన్ ఏఐ చెప్పింది. నిజానికి ఇప్పటి వరకు ఈసేవ ద్వారా లాభాలు ఎలా వచ్చేదీ స్పష్టం కాలేదని చెబుతున్నారు. ఇప్పుడు ఉచితంగా అందుబాటులోకి వచ్చిన డీప్ సీక్ ప్రభావం ఎలా ఉంటుందో తెలియదు. బైట్ డాన్స్ రూపొందించిన టిక్ టాక్, అలీబాబా, మూన్‌షాట్, ఝిపు వంటి చైనా కంపెనీలు ఇప్పటికే ఏదో ఒక రూపంలో అమెరికా సంస్థలను సవాలు చేస్తున్నాయి. మరోసారి అమెరికాను గొప్పదిగా చేయాలన్న ట్రంప్ మీద భ్రమలు పెట్టుకున్నవారు నేడు గాకపోతే రేపైనా కళ్లు తెరవక తప్పదు. డీప్ సీక్ కంపెనీ 2023 చివరిలో ప్రారంభమైంది. అంతకు ముందు దాని అధినేత లియాంగ్ వెన్‌ఫెంగ్ ఒక వెంచర్ కాపిటల్ సంస్థను నడుపుతున్నాడు. దాని వాణిజ్య వ్యూహాలను రూపొందించేందుకు కృత్రిమ మేథను వినియోగించాడు. తరువాత కంప్యూటర్ ప్రాతిపదికగా పని చేసే రెండు కంపెనీలను పదేళ్ల క్రితం ఏర్పాటు చేశాడు.

# మధ్యతరగతికి జై!



మధ్యతరగతి మీద పన్నుల భారం ఎక్కువగా ఉందని, దాచుకోవడానికి ఏమి మిగలట్లేదని మధ్యతరగతి మేధోగణం ఈ మధ్య మీడియాలో తెగ వాపోవడం చూశాం. పెట్రోలు మీద సుంకాలూ సెస్సులూ సర్‌ఛార్జీలతోనూ, పెరుగుతున్న విద్య- వైద్యం ఖర్చులు భరించలేకా మధ్యతరగతి అల్లాడిపోతున్నమాట కొంత వాస్తవమే. అయినా, పేద వర్గాలకంటే వారి పరిస్థితి ఎన్నో రేట్లు మేలే కదా. ఒకవైపు వ్యాపారవేత్తలు%-%కార్పొరేట్లకు రాయితీలు, మరోవైపు పేదలకి ఉచితాలు అందుతూండడం చూసి, తాను 'పన్ను ఉగ్రవాదా'నికి బలైపోతున్నానని మధ్య తరగతి అనుకుంటోంది. ఉద్యోగావకాశాలు పెరగనప్పుడు, ప్రాథమిక సేవలు ఖరీదైనప్పుడు పన్ను చెల్లింపుదారులు నిరాశకు గురికావడం సహజం. ఎకానమీలో ఉత్పత్తిరంగానికి ఈ మధ్యతరగతి వినియోగం చాలా ముఖ్యం. వారి ఆదాయాలమీద పన్నులు ఎక్కువై, ఖర్చులు పెరిగి ఎకానమీ ఎదగాల్సినంత ఎదగడం లేదన్న అభిప్రాయం కూడా ఉంది.అందుకే ప్రధానమంత్రి బడ్జెట్ ముందురోజు ప్రసంగంలోనే ఆదాయపు పన్ను తగ్గింపు గురించి ఓ హింట్ ఇచ్చారు. బీజేపీ ప్రభుత్వం ఆదాయపు పన్ను మినహాయింపు పెంచుతుందని మధ్యతరగతి 10 ఏళ్లుగా ఎదురుచూస్తోంది, ఓట్లేస్తోంది. ఆఖరికి ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ వీరి ఆకాంక్షను మన్నించి, ఆర్థిక రంగంలో డిమాండ్ పెంచే ప్రక్రియకి తెరలేపారు. ఇక నుండి, 12 లక్షల రూపాయలలోపు సంపాయించేవారు ఇన్‌కం టాక్సు కట్టక్కరలేదు. ఇదివరకు ఈ పరిమితి 7 లక్షల రూపాయలదాకా ఉండేది. అలాగే, ఆదాయపన్ను ఆరు స్లాబులు చేసి ఒక ఐదుశాతం టాక్స్ రిలీఫ్ ఇచ్చారు. దీనివల్ల పన్ను చెల్లింపుదారులు వారివారి ఆదాయం స్థాయి ప్రకారం యాభైవేల నుండి లక్షన్నర రూపాయల రిలీఫ్ పొందగలరు. ఇది మధ్యతరగతి కోరుకున్న ఉపశమనం. దీనివల్ల ప్రభుత్వం కోల్పోయే ఆదాయం లక్ష కోట్లుగా ఆర్థికమంత్రి చెప్పారు. అయితే, పరిశ్రమలకు ఇచ్చిన ఏడు లక్షల కోట్ల పన్నురాయితీతో పోలిస్తే ఇది తక్కువే. ఓ యాభైవేలో, లక్షో ప్రజల డబ్బు వారి చేతిలోనే పెట్టి, ఏంతో ఇచ్చామనే భ్రమని కలగచేయడం ఒక గొప్ప రాజకీయ కళ. నిర్మల తన బడ్జెట్ ప్రసంగంలో అనేక అద్భుతమైన ప్రస్తావనలు చేశారు. వ్యవసాయానికి పెద్దపీట, చిన్న, మధ్య పరిశ్రమలకు ప్రోత్సాహకాలు, పెట్టుబడివృద్ధి, మరో 100 విమానాశ్రయాలు, కృత్రిమ మేధో వికాసం, ఎగుమతులకు ప్రోత్సాహం వంటివనేకం ఉపన్యాసంలో కరెక్టుగానే వినిపించినా, విధాన ప్రస్తావనకు వచ్చేసరికి పెద్ద మార్పులు కనిపించలేదు. కొంత సుంకాల ఉపశమనం, టాక్స్ ఫైలింగ్ వెసులుబాట్లతో సరిపుచ్చారు. అయితే రాష్ట్ర ప్రభుత్వాలతోనూ, పారిశ్రామికవేత్తలతోనూ సమన్వయంతో పనిచేస్తూ ఆయా రాష్ట్రాల్లో పారిశ్రామిక ఉత్పత్తిని, ఎగుమతులను ప్రోత్సహించే విధానాలకు రూపకల్పన చేస్తామని చెప్పారు. సంబంధిత మంత్రిత్వ శాఖలన్నింటికీ టార్గెట్లు ఇచ్చి మరీ పనిచేయిస్తామని హామీ ఇచ్చారు. మంచి ఆలోచనే అయినా, చిత్తశుద్ధితో పనిచేసినప్పుడే ఫలితం చూడగలుగుతాం. వ్యవసాయానికి పెద్దపీట వేసి ఉత్పత్తిని పెంచే ప్రస్తావన చేశారు ఆర్థికమంత్రి. అయితే అది బిహారులో పండే మకానలకు ఒక బోర్డు పెట్టే అంశానికి ప్రధానంగా పరిమితమైంది. పప్పుదినుసులకు కనీస మద్దతు ధర ఇస్తామని ఆమె హామీ ఇచ్చారు. పప్పుదినుసులకు మార్కెట్లో ధర బాగానే ఉండడం వల్ల, ఆ కనీస మద్దతు ధర ఏదో మార్కెట్ ధర కంటే ఎక్కువ నిర్ణయిస్తే ఫలితం ఉంటుంది. పంటల మార్పు జరగాలని, సాంకేతిక పరిజ్ఞానం అందించి ఉత్పాదకత పెంచుతామని మంత్రి చెప్పారు, కానీ అది చేయాల్సింది రాష్ట్ర ప్రభుత్వాలు. ఏదో మా వంతు సాయం అన్నట్టు, కిసాన్ క్రెడిట్ కార్డులో పరపతి లిమిట్‌ని 5 నుంచి 7 లక్షలకు పెంచారు. రైతులకు రుణాలు అందివ్వడానికి పోస్టాఫీసు బ్యాంకును గ్రామస్థాయికి తేవడం ఆసక్తిదాయకమైన విధానమే. ముఖ్యంగా ఉత్తరభారత రాష్ట్రాల్లో బ్యాంకు అప్పుల అందుబాటును పెంచాల్సిన అవసరం బాగా ఉంది. చిన్న, మధ్యతరహా పరిశ్రమలకి ఇచ్చే రుణాల పరిమితి 10 నుంచి 20 కోట్ల రూపాయలకి పెంచడం వర్కింగ్ కాపిటల్ కొరతతో ఇబ్బందిపడే లఘు పరిశ్రమలకి మంచి వెసులుబాటు.

# గ్రామాల వారీగా రైతు భరోసా నగదు బదిలీ.. ఎల్లుండి నుండి అకౌంట్లోకి డబ్బులు..!!



ప్రజా స్వేచ్ఛ

రైతు భరోసా విషయంలో గత కొద్ది రోజులుగా అందరిలో అనేక అనుమానాలు ఉండగా, వాటిపై ఓ క్లారిటీ అయితే వచ్చింది. రైతు భరోసా పథకం నిధులు జిల్లాలో ప్రతి మండలానికి ఒక్కో గ్రామం చొప్పున మొదట విడుదల చేయడం జరిగిందని మంత్రి తుమ్మల వెల్లడించారు. రైతు భరోసా Rythu Bharosa నిధుల విడుదల రెవెన్యూ గ్రామాల వారీగా జరుగుతుంది కనుక కొన్ని జిల్లాలలో మండలానికి ఒకటి కంటే ఎక్కువ గ్రామాల సంఖ్య కనపడుతుందని తుమ్మల స్పష్టం చేశారు.వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయభరోసా నిధుల జమకూడా కొనసాగుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. అర్హులైన ప్రతిరైతుకు రైతుభరోసా Rythu Bharosa నిధులను జమచేస్తామని ఆయన స్పష్టం చేశారు. సాగుయోగ్యం కాని భూముల గుర్తింపు సర్వేకొనసాగుతుందని ఆయన వివరించారు.

Rythu Bharosa : గ్రామాల వారీగా రైతు భరోసా నగదు బదిలీ.. ఎల్లుండి నుండి అకౌంట్లోకి డబ్బులు..!!

Rythu Bharosa గ్రామాల వారీగా..

జనవరి 26న రిపబ్లిక్ డే సందర్భంగా రైతు భరోసా Rythu Bharos , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకం ప్రారంభించిన సంగతి తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా 563 గ్రామాల్లో ఈ పథకాలను లాంఛనంగా ప్రారంభించారు. సొంత నియోజవకర్గం కొండగల్‌లో సీఎం రేవంత్ రెడ్డి ఈ నాలుగు పథకాలను ప్రారంచించారు. ఆ మరుసటి రోజే లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాయి.మిగిలిన గ్రామాల్లో రోజు విడిచి రోజు 40 రోజుల్లో లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేందుకు రేవంత్ సర్కార్ సిద్ధమైంది. మార్చి 31లోగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఫిబ్రవరి 3 నుంచి లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ చేయనుంది. రైతు భరోసా పంట పెట్టుబడి సాయం కింద రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయనున్నారు. ఎకరాకు పంట పెట్టుబడి సాయంగా ఏడాదికి రూ. 12 వేలు ఇవ్వనుండగా.. తొలి విడత సొమ్ము కింద ఎకరాకు రూ.6 వేలు జమ చేయనున్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులని 600 గ్రామాలలోనే కాకుండా అంతకు రెట్టింపు గ్రామాలలో చేసే అవకాశం



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

# జుజూబీ మాటలు చెప్పను

-జర్నలిస్టుల సాధకబాధకాలు తెలుసు

-ఖమ్మం రోల్ మోడల్‌గా ఉండేలా చూస్తా..

-ఎన్నికల కోడ్ ముగిశాక ప్రక్రియ ముందుకు

- కొందరు జర్నలిస్టులతో కమిటీ ఏర్పాటు

- జర్నలిస్టుల ఇండ్ల స్థలాలపై సానుకూలంగా మంత్రి పొంగులేటి

ఖమ్మం ప్రజా స్వేచ్ఛ

జర్నలిస్టుల చిరకాల వాంఛ అయిన ఇండ్ల స్థలాలపై రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సానుకూలంగా స్పందించారు. కోర్టు తీర్పు నేపథ్యంలో న్యాయపరంగా చిక్కులు లేకుండా.. నిపుణుల సలహాతో ఖమ్మం జర్నలిస్టుల ఇండ్ల స్థలాల పంపిణీ రోల్ మోడల్‌గా ఉండేలా చేస్తామన్నారు. ఖమ్మంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆదివారం తనను కలిసి వినతిపత్రం ఇచ్చిన జర్నలిస్టులతో మంత్రి చర్చించారు. జుజూబి మాటలు చెప్పనని, ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉందని, కోడ్ పూర్తయ్యాక జిల్లా, రాష్ట్రస్థాయి అధికారులతో చర్చించి తప్పకుండా నిర్ణయం తీసుకుందామన్నారు. జర్నలిస్టుల్లో చాలామంది పేదలున్నారని, వాళ్ల సాధక బాధకాలు తనకు తెలుసు కాబట్టి, ముందుగానే డబ్బులు కట్టించి.. కాలయాపన చేస్తూ మభ్యపెట్టే తీరు నాది కాదని స్పష్టం చేశారు. ఆకలితో అలమటించి, రూపాయి రూపాయి పోగేసుకునే ఏ ఒక్క జర్నలిస్టు డబ్బులు వృథా కావద్దని, ఆ దిశగానే తన ప్రయత్నం ఉంటుందని తెలిపారు. నిపుణుల సూచన మేరకు ముందుకెళ్దామన్నారు. ఏదో ఒక రకంగా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని



స్పష్టం చేశారు.

కొందరు కావాలనే తనపై దుష్ప్రచారం చేస్తున్నారని, అటువంటి వాటిని పట్టించుకోనని, కాని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్న చిత్తశుద్ధితో ఉన్నానని స్పష్టం చేశారు. కొంతమంది జర్నలిస్టు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసి ప్రతిపాదనలు సిద్ధం చేద్దామన్నారు. మంత్రిని కలిసిన వారిలో.. సీనియర్ జర్నలిస్టులు వీ6 బ్యూరో సయ్యద్ ఖదీర్, నవతెలంగాణ బ్యూరో కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి, దిశ బ్యూరో సాగర్ దువ్వ, టీవీ 9 బ్యూరో నారాయణ, టీవీ 5 బ్యూరో నాగేశ్వర్‌రావు, సీవీఆర్ టీవీ బ్యూరో ఆవుల శ్రీను, జనం సాక్షి బ్యూరో కూరాకుల గోపి, ఇండియాటుడే బ్యూరో సంజీవరావు, మహాటీవీ బ్యూరో రామకృష్ణ, 6టీవీ బ్యూరో అయ్యప్ప, పీటీఐ నాగేశ్వర్‌రావు, జనంసాక్షి స్టాఫర్ షేక్ సుభాన్, రాష్ట్రీయ సహారా మొహమ్మద్ ఇంతియాజ్, మున్సిఫ్ బ్యూరో రియాసతుల్లా, అర్షీన్, వీ5 కేవీ, నవతెలంగాణ రిపోర్టర్ గరిడేపల్లి వెంకటేశ్వర్లు, దిశ రిపోర్టర్లు మూర్తి, అంజెద్ పాష, జీ న్యూస్ రవి, జనంసాక్షి కనకరాజు, సేన నరేష్, ఉప్పలయ్య, లక్ష్మణ్, కెమెరామెన్లు యాకూబ్ పాష, షేక్ ఫయాజ్, అర్షద్, యూసుఫ్,

# వేల గొంతులు.. లక్ష డప్పులు మహా ప్రదర్శనను విజయవంతం చేయాలి

- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు



ఎల్బీనగర్, ఫిబ్రవరి 02

ఫిబ్రవరి 7న వేల గొంతులు.. లక్ష డప్పులు.. మహా ప్రదర్శనకు ప్రతి మాదిగ డప్పు సంకన వేసుకుని రావాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. ఎస్సీ రిజర్వేషన్లను ఏబీసీడీలుగా వర్గీకరించాలని సుప్రింకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 7 న హైదరాబాద్ లో తలపెట్టిన లక్ష డప్పులు, వేల గొంతుల కార్యక్రమానికి కదం తొక్కాలని కోరారు. ఆదివారం ఎమ్మార్పీఎస్ ఎల్బీ నగర్ ఇంచార్జ్ బత్తిన సుధాకర్ ఆధ్వర్యంలో సరూర్ నగర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లక్షల డప్పులు, వేల గొంతుల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ.. ఉమ్మడి రిజర్వేషన్ ఫలాలను ఒక సామాజిక వర్గం వారే లబ్ది పొందుతూ వచ్చారన్నారు. ఈ రిజర్వేషన్లు మాల, మాదిగల పంచాయతీ కాదని, 59 ఉప కులాలకు సంబంధించిందని తెలిపారు. సుప్రీంకోర్టులో ఆరుగురు న్యాయమూర్తులు తీర్పు ఇచ్చారని, దీనిని మాల సామాజిక వర్గం వారు అడ్డుకోవడం మంచిది కాదని తెలిపారు. ఆరు నూరైనా వర్గీకరణ జరిగి తీరుతుందన్నారు. ప్రపంచ చరిత్రలోనే ఏ దేశంలో కనివిని ఎరగని రీతిలో మాదిగల సాంస్కృతిక ఆయుధమైన డప్పుతో మహా ప్రదర్శన నిర్వహిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి సామాజిక వర్గం, 99 శాతం ప్రజా సంఘాలు ఎస్సీ వర్గీకరణ న్యాయమైన డిమాండ్ అంటూ మన ధర్మపోరాటానికి సంఘీభావం ప్రకటిస్తూనే ప్రత్యక్షంగా ఉద్యమంలో భాగస్వామ్యం అయ్యేందుకు సమాయత్తమవుతున్నారు. ప్రతి మాదిగ బిడ్డ డప్పు సంకన వేసుకొని హైదరాబాద్ రావాలని విజ్ఞప్తి చేశారు.

# ఏ ఎస్ ఐ గా పదోన్నతి పొందిన మల్లయ్య



ప్రజా స్వేచ్ఛ మద్దిరాల ప్రతినిధి:

మండలం కేంద్రంలో పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న పొనుగోటి మల్లయ్య కు ఏ ఎస్ ఐ గా పదోన్నతి పొందారు. శనివారం జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా ఏఎస్ఐ గా నియామక పత్రం అందుకున్నారు కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్ ఉద్యోగం పొంది నిబద్ధతతో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ సహ ఉద్యోగులు నుండి పై అధికారుల వరకు మరియు ప్రజల నుండి విధి నిర్వహణలో మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకున్నాడు ఉద్యోగరీత్యా అనేక సేవలు అందించిన మల్లయ్యకు ఏఎస్ఐగా ప్రమోషన్ దక్కినందుకు పోలీసు శాఖ మిత్రులు బంధువులు హర్షం వ్యక్తం చేశారు.

# లక్ష డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ



ప్రజా స్వేచ్ఛ ఫిబ్రవరి 02 వికారాబాద్ ప్రతినిధి

ఎంఆర్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న నిర్వహించనున్న లక్ష డప్పులు,వెయ్యి గొంతులు కార్యక్రమానికి మైనారిటీ సంఘాలు మద్దతు ప్రకటించాయి.సీనియర్ జర్నలిస్ట్,రాష్ట్ర మైనారిటీ నాయకుడు సయ్యద్ ఇస్మాయిల్ నేతృత్వంలో ఈ మద్దతు ప్రకటించబడింది. ఇందులో భాగంగా,సయ్యద్ ఇస్మాయిల్ ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లాలో తెలంగాణ మైనారిటీ సంఘాల నేతలు పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ సంఘాల నాయకులు అబ్దుల్ వహాబ్,ఆసిఫ్,వసీం,సలాం, ముస్తఫా,ఇలియాస్,నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పై తప్పుడు ప్రచారం చేసిన వారిపై చర్య తీసుకోవాలంటూ ఫిర్యాదు



ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి రాజపేట,ఫిబ్రవరి 02

ప్రభుత్వ బీర్ల ఐలయ్య పై టిఆర్ఎస్ పార్టీ వారు, చానల్స్ వారు సోషల్ మీడియా ద్వారా చేసిన నిరాధార ఆరోపణలపై తీవ్రంగా ఖండిస్తూ ప్రచారం చేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆదివారం పోలీస్ స్టేషన్లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ మాట్లాడారు. రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు సిల్వేరు బాలరాజు గౌడ్, మాడోత్ విటల్ నాయక్, ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షులు రాంజీ నాయక్, గౌర బక్కయ్య, రావుల హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి రాజపేట, ఫిబ్రవరి 02

రాజాపేట మండలంలోని వారి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2006 -2007 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఆదివారం పాఠశాల ఆవరణలో నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమానికి ప్రారంభించారు. ఉపాధ్యాయులను శాలువాలు, మెమెంటో లతో ఘనంగా సత్కరించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ధర్మ గోవర్ధన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించినప్పుడు మంచి స్థాయిలో స్థిరపడ్డప్పు డే ఉపాధ్యాయులకు గురుదక్షిణం ఇచ్చినట్లు తెలిపారు. విద్యార్థులు పాఠశాలలో బాల్య స్మృతులను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు శిరీష, హరి శంకర్, ప్రకాష్, విద్యారాణి, గౌసుద్దిన్, కమలాకర్ ,శ్రీనివాస్ రామచందర్ ,రామ్ రెడ్డి, సుదర్శన్, మహి పాల్, సిద్ధులు, చంద్రమౌళి, సహనా బేగం, విద్యార్థులు మోతుపల్లి నవీన్ కుమార్, మోటి రాజు, కాలే మహేష్, సిద్ది రాజు, చరణ్, భూపతి బాలరాజు, మంగ, బాలమణి, జ్యోతి, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న రూహాని కూచిపూడి అకాడమీ చిన్నారులు

**-మేరా భారత్ మహాన్, నాలుగవ సీజన్‌లో భాగంగా కూచిపూడి నృత్య ప్రదర్శన**

**-ముఖ్యఅతిథిగా హాజరైన ఆధ్యాత్మిక గురువు దైవజ్ఞ శర్మ**

ప్రజా స్వేచ్ఛ ఫిబ్రవరి 02 కూకట్ పల్లి ప్రతినిధి



తెలుగు వారి సంస్కృతిలో కూచిపూడి నృత్యానికి అత్యంత ప్రజాదరణ ఉందని, అంతరించిపోతున్న ఈ నృత్యకళను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి తెలుగువారిపై ఉందని ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞ శర్మ అన్నారు.నగరంలోని బిర్లా భాస్కర్ ఆడిటోరియంలో మేరా భారత్ మహాన్, నాలుగవ సీజన్ లో భాగంగా హైదర్ నగర్ డివిజన్ ఆదిత్య నగర్ లోని రుహని కూచిపూడి డ్యాన్స్ అకాడమీ నిర్వాహకులు నేరెళ్ల కల్పన ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుహాని కూచిపూడి నృత్య అకాడమీ లోని చిన్నారులందరు తమ అద్భుతమైన నృత్య ప్రదర్శన ప్రదర్శించారని కొనియాడారు. చిన్నారులు చేసిన నాట్య ప్రదర్శన ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిందనడంలో సందేహం లేదన్నారు.చిన్న వయసులోనే ఆ చిన్నారులు చేసిన ప్రదర్శన ఆకట్టుకోవడంతో పాటు కూచిపూడి నృత్యాన్ని భావితరాలకు అందించడానికి తమ వంతు కృషి చేయాలనే సంకల్పం కలుగుతుందనడంలో సందేహమే లేదన్నారు.చిన్న వయసులోనే అద్భుతమైన ప్రతిభ కనబరిచిన చిన్నారులను ఆయన ఆశీర్వదించారు. తెలుగు కళలను భావితరాలకు అందించడానికి కృషి చేస్తున్న చిన్నారుల తల్లిదండ్రులను ఆయన అభినందించారు.ఈ కూచిపూడి నృత్య ప్రదర్శనలో బిందు మాధవి భావన,నీలా, లిఖిత,రిధి అనే చిన్నారులు తమ కూచిపూడి నృత్య ప్రదర్శనను ప్రదర్శించారు. కార్యక్రమ నిర్వాకులు సిరాజ్‌ను అభినందించిన దైవజ్ఞ శర్మ.

# ఎస్సీ-ఎస్టీ నిధులు విడుదల

**-ఎమ్మెల్యే టి.మేఘారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు:**

**-కొమ్ము వెంకట స్వామి మాజీ జడ్పీటీసీ**

పెద్దమందడి. ప్రజా స్వేచ్ఛ 02. ప్రతినిధి

వనపర్తి నియోజకవర్గం అభివృద్దే ధ్యేయంగా పెద్దమందడి మండల పరిధిలోని అన్ని గ్రామాల అభివృద్ధికి ఎస్సీ,ఎస్టీ నిధులు అవాస ప్రాంతాల ద్వారా సీసీ రోడ్లు,డ్రైనేజీ పనులకు,10 కోట్లు మంజూరు చేయించిన వనపర్తి అభివృద్ధి ప్రదాత,వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి హృదయపూర్వక ప్రత్యేక ధన్యవాదములు తెలియచేసిన పెద్దమందడి మండల మాజీ జడ్పీటీసీ కొమ్ము వెంకటస్వామి.ఈ సందర్భంగా పెద్దమందడి మండల కేంద్రంలో,ఎమ్మెల్యే మేగారెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతు ప్రెస్ మీట్లో మాజీ జడ్పీటీసీ మాట్లాడుతూ, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, పెద్దమందడి మండలానికి



ఎస్సీ కాలనీలో డ్రైనేజీ మరియు సిసి రోడ్లకు 1.90 లక్షలు మంజూరు అయ్యాయని,వీటిలో పెద్దమందడి మండల కేంద్రానికి 20 లక్షలు డ్రైనేజీ,సీసీ రోడ్ల నిర్మాణానికి మంజూరు చేయించిన రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పెద్దమందడి మండల కేంద్ర పరిధిలో ఎస్సీ-ఎస్టీ నిధులు ఈ సీసీ రోడ్లు,డ్రైనేజ్ పనులకు 20 లక్షలు మంజూరు అయ్యాయని,ఈ సందర్భంగా రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో,జెడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించి ఎమ్మెల్యే మేగారెడ్డి కి గిఫ్ట్ ఇవ్వాలని కోరారు.మండల పరిధిలో అన్ని గ్రామాలకు,సీసీ రోడ్లు డ్రైనేజీ పనులకు ఎస్సి - ఎస్టీ నిధులు మంజూరు కు సహకరించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి,పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కకి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలోమాజీ జెడ్పిటిసి కొమ్ము వెంకటస్వామి,మాజీ సర్పంచ్ మద్దిలేటి,గట్టు మన్యం,గట్టు రాజశేఖర్, మన్యం,ఎస్ ఆంజనేయులు,వెంకటస్వామి,రాజు,పవన్,సాయిబాబ ు,నాగరాజు మేస్త్రి,కృష్ణయ్య,రాములు,మణిగిల్ల కృష్ణయ్య,స్వామి మైబు, ఆంజనేయులు, కృష్ణ,శివ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీరామకృష్ణ సాయి మందిరంలో వసంత పంచమి వేడుకలు,ఆలయ వార్షికోత్సవ కార్యక్రమాలు

**-ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు**



ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి రాజాపేట,ఫిబ్రవరి 02

రాజపేటలోని మహిమాన్విత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో 20 సంవత్సరాల ఆలయ వార్షికోత్సవం వసంత పంచమి వేడుకలు సోమవారం నిర్వహించేందుకు ఆలయ శాశ్వత గౌరవాధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ ట్రస్టు అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు పూర్తి ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆలయాన్ని పూలమాలలు, వచ్చని తోరణాలు, విద్యుత్తు దీపాలతో సుందరంగా అలంకరించారు. శ్రీ సీతారాముల వారి కళ్యాణం నిర్వహించేందుకు ప్రత్యేక కళ్యాణమంటపాలు పూలతో ఏర్పాటు చేసారు. బ్రహ్మశ్రీ త్రిగుల్ల రామమూర్తి శర్మ, ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ



లు పూజా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఉదయం గణపతి పూజ, స్వస్తివాచనం, కలశస్థాపన, ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పంచామృత అభిషేకములు, ఆవాహిత దేవత హవనములు కార్యక్రమాలను అనంతరం ఉదయం 11 గంటలకు శ్రీ సీత రామచంద్ర స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పూల పందిరిలో కనుల పండుగ నిర్వహించెందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. శ్రీ స్వామి వారి కళ్యాణోత్సవం అనంతరం సరస్వతి పూజ, సామూహిక అక్షరాభ్యాసం, కార్యక్రమాలు జరపనున్నారు మధ్యాహ్నం భక్తజనులకు మహదాశీర్వచనము తీర్థప్రసాదవేతరణ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు, సాయంత్రం మాంటిస్సోరి స్కూలు కరస్పాండెంట్ దశరథ ఆధ్వర్యంలో విద్యార్థినిలు రామాయణ నృత్య సహిత కథగానాన్ని, సాయంత్రం పల్లకి సేవ అనంతరం హైదరాబాదుకు చెందిన పబ్బోజు శోభారాణి బృందం చే మంగళ నీరాజన సేవా భజన కార్యక్రమాల్ని చేపట్ట నున్నట్లు భక్తజనులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వివాహకులు కోరారు.

# యూటీఎఫ్ నాయకుడికి ఘన నివాళి

కల్వకుర్తి, ఫిబ్రవరి 2 ప్రజా స్వేచ్ఛ

కల్వకుర్తి లో యూటీఎఫ్ సీనియర్ నాయకులు కానుగుల శంకరయ్య (టీచర్) గుండెపోటుతో మృతి చెందారు. ఆయన భౌతిక కాయాన్ని కల్వకుర్తి పట్టణంలోని టీఎస్యూటీఎఫ్ కార్యాలయంలో కొద్దిసేపు ఉంచి, పూల మాలలు వేసి యూటీఎఫ్ జెండా కప్పి నివాళులు అర్పించారు. మంచికి మారు పేరు అతను అని, మంచి నాయకుడ్ని కోల్పోయామని యూటీఎఫ్ నాయకులు విచారం వ్యక్తం చేశారు. అతని ఆశయాలు నెరవేరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ సీనియర్ నాయకులు సర్ధార్, ఏ.పి మల్లయ్య, చిన్నయ్య, పరుషరాములు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# బిజినెస్

## 80కి పైగా కనెక్టెడ్ ఫీచర్లతో కియా సైరోస్ ఆవిష్కరణ..

### – ఆ మూడు కార్లకు గట్టి పోటీ.. ధరెంతంటే..!



దక్షిణ కొరియా కార్ల తయారీ సంస్థ కియా ఇండియా అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సబ్-4 మీటర్ కంపాక్ట్ ఎస్‌యూవీ కియా సిరోస్ కారును దేశీయ మార్కెట్‌లో ఆవిస్కరించింది. ఈ కారు ధర రూ.9 లక్షల నుంచి (ఎక్స్ షోరూమ్) ప్రారంభం అవుతుంది. టాప్ వేరియంట్ కారు ధర రూ.17.80 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది. ఇతర కార్లతో కాంపిటీటివ్‌గా ఉండటంతోపాటు ప్రయాణించే వారికి కంఫర్ట్‌గా, స్పేసియస్‌గా ఉంటుంది. పలు అద్భుతమైన ఫీచర్లు, పవర్ ట్రైన్ ఆప్షన్లలో అందుబాటులో ఉంది. ఇప్పటికే ఈ సెగ్మెంట్‌లో మార్కెట్‌లో ఉన్న మారుతి సుజుకి బ్రెజా , టాటా నెక్సాన్ , హ్యుందాయ్ వెన్యూ , మహీంద్రా ఎక్స్‌యూవీ 3ఎక్స్‌ఓ కార్లకు గట్టి పోటీ ఇస్తుందీ కియా సైరోస్

**రెండు ఇంజిన్ ఆప్షన్లతో కియా సైరోస్**

కియా సైరోస్ రెండు ఇంజిన్ ఆప్షన్లు - స్మార్ట్ స్ట్రీమ్ 1.0 లీటర్ టీ-జీడీఐ పెట్రోల్ 1.0- , 1.5 లీటర్ల సీఆర్‌డీఐ వీజీటీ డీజిల్ ఆప్షన్లలో లభిస్తుంది. టీ-జీడీఐ పెట్రోల్ ఇంజిన్ గరిష్టంగా 120పీఎస్ విద్యుత్, 172ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. సీఆర్‌డీఐ వీజీటీ డీజిల్ ఇంజిన్ గరిష్టంగా 116పీఎస్ విద్యుత్, 250ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. టీ-జీడీఐ పెట్రోల్ ఇంజిన్ కారు 6-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ లేదా 7-స్పీడ్ డీసీటీ, సీఆర్‌డీఐ వీజీటీ డీజిల్ ఇంజిన్ 6-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ లేదా 6-స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ ఆప్షన్లలో లభిస్తుంది. కియా సైరోస్ కారు సిక్స్ ట్రిమ్స్- నాలుగు స్టాండర్డ్, రెండు ఆప్షన్లు - హెచ్‌టీకే హెచ్‌టీకే (ఓ), హెచ్‌టీకే ం , హెచ్‌టీఎక్స్ , హెచ్‌టీఎక్స్ం , హెచ్‌టీఎక్స్ం (ఓ) ఆప్షన్లలో అందుబాటులో ఉంది.

## టీసీఎస్ ఇన్ఫీలకు భారీ నష్టం..

### హెచ్‌యూఎల్ సహా ఏడు సంస్థలకు లబ్ధి..!

గత వారం దేశీయ స్టాక్ మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈ-30లో టాప్-10 సంస్థల్లో ఏడు సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1,83,322.54 కోట్లు పెరిగింది. హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) భారీగా లబ్ధి పొందింది. గతవారం బీఎస్ఈ-30 ఇండెక్స్ సెన్సెక్స్ 1315.5 పాయింట్లు (1.72 శాతం) లబ్ధి పొందితే, ఎన్ఎస్ఈ-50 సూచీ 389.95 పాయింట్లు (1.68 శాతం) లాభ పడ్డాయి. వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26) బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన నేపథ్యంలో శనివారం స్టాక్ మార్కెట్లలో ట్రేడింగ్ జరిగింది.రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ), హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్), ఐటీసీ, భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) లబ్ధి పొందాయి. మరోవైపు, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), భారతీ ఎయిర్‌టెల్, ఇన్ఫోసిస్ భారీగా నష్టపోయాయి. హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 32,471.36 కోట్లు పెరిగి రూ.5,89,066.03 కోట్లకు చేరుకుంది. ఐసీఐసీఐ బ్యాంక్ ఎం-క్యాప్ రూ.32,302.56 కోట్లు వృద్ధి చెంది రూ.8,86,247.75 కోట్ల వద్ద నిలిచింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఎం-క్యాప్ రూ.30,822.71 కోట్లు పుంజుకుని రూ.12,92,450.60 కోట్ల వద్ద స్థిర పడింది. ఐటీసీ ఎం-క్యాప్ రూ.26,212.04 కోట్లు పెరిగి రూ.5,78,604.05 కోట్ల వద్ద ముగిసింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎం-క్యాప్ రూ.25,373.2 కోట్లు పెరిగి రూ.17,11,371.54 కోట్ల వద్ద స్థిర పడింది. భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.19,411.05 కోట్లు పెరిగి రూ.6,83,715.14 కోట్ల వద్ద నిలిచింది. భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) ఎం-క్యాప్ రూ.16,729.62 కోట్లు పుంజుకుని రూ.5,36,201.68 కోట్లకు చేరుకుంది. మరోవైపు, టీసీఎస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.28,058.27 కోట్లు పతనమై రూ.14,73,918.40 కోట్ల వద్ద స్థిర పడింది. భారతీ ఎయిర్‌టెల్ ఎం-క్యాప్ రూ.11,211.96 కోట్లు నష్టపోయి రూ.9,25,201.9 కోట్లకు చేరుకుంది. ఇన్ఫోసిస్ ఎం-క్యాప్ రూ.9,653 కోట్లు కోల్పోయి రూ.7,68,959.76 కోట్ల వద్ద ముగిసింది. గతవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత టాప్-10 సంస్థల్లో రిలయన్స్ మొదటి స్థానంలో నిలిచింది. తర్వాతి స్థానాల్లో టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్, ఇన్ఫోసిస్, భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ), హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్), ఐటీసీ, ఎల్ఐసీ నిలిచాయి

## ఎయిర్ ఇండియా బంఫరాఫర్..
## రూ.1499లకే విమాన ప్రయాణం.. లిమిటెడ్ ఆఫర్ ఓన్లీ..!

సమ్మర్ హాలీడే సీజన్ సందర్భంగా జాతీయ, అంతర్జాతీయ పర్యాటక కేంద్రాలను సందర్శించాలని భావించే వారికి టాటా సన్స్ ఆధీనంలోని ఎయిర్ ఇండియా డిస్కౌంట్లు ప్రకటించింది. వచ్చే హాలీడే సీజన్‌లో విమాన ప్రయాణాల గిరాకీని సొమ్ము చేసుకునేందుకు జాతీయ, అంతర్జాతీయ రూట్లలో 'నమస్తే వరల్డ్ సేల్ ప్రకటించింది. ఈ సేల్‌లో భారీ డిస్కౌంట్లు ప్రకటించింది. ఈ నెల రెండో తేదీ నుంచి ఆరో తేదీ వరకూ లిమిటెడ్ టైం బుకింగ్స్ ను ఆహ్వానించింది. ఈ ఆఫర్ కింద ఈ నెల 12 నుంచి అక్టోబర్ నెలాఖరు వరకూ ప్రయాణానికి టికెట్ బుక్ చేసుకోవచ్చు.జాతీయ రూట్లలో రూ.1499, అంతర్జాతీయ రూట్లలో రూ.12,577 లకు టికెట్లు



ఆఫర్ చేస్తోంది. ఎకానమీ, ప్రీమియం ఎకానమీ, బిజినెస్ క్లాస్ టికెట్లకు డిస్కౌంట్లు వర్తిస్తాయి. ఎయిర్ ఇండియా, వెబ్ సైట్, మొబైల్ యాప్ ద్వారా ఈ నెల రెండో తేదీన టికెట్లు బుక్ చేసుకోవచ్చు. ఈ నెల మూడో తేదీ నుంచి ఎయిర్ ఇండియా టికెట్ ఆఫీసులు, కస్టమర్ కాంటాక్ట్ సెంటర్, ట్రావెల్ ఏజంట్లతోపాటు అన్ని చానళ్లలో 'నమస్తే వరల్డ్' ఆఫర్ కింద టికెట్లు బుక్ చేసుకునే వెసులుబాటు కల్పించింది ఎయిర్ ఇండియా. నమస్తే వరల్డ్ సేల్ కింద సెలెక్టెడ్ రూట్లలో ఫస్ట్ కం ఫస్ట్ వచ్చిన వారికి ఆఫర్లు ఉంటాయి. టికెట్ల ధరలు, ఎక్స్చేంజ్ రేట్లు, స్థానిక పన్నులు అదనంగా చెల్లించాల్సి ఉంటుంది.

## అదరగొట్టిన అమ్మాయిలు..
## అండర్ -19 టీ20 వరల్డ్ కప్ ఫైనల్‌లో భారత్ ఘన విజయం

మెన్స్ అండర్-19 టీ20 వరల్డ్ కప్‌లో భారత్ ఘన విజయం సాధించింది. ఈ విజయంతో వరుసగా రెండోసారి అండర్ 19 వరల్డ్ కప్‌లో టీమిండియా గెలుపొందింది. ఆదివారం సౌతాఫ్రికాతో జరిగిన ఫైనల్?లో భారత్ 9 వికెట్ల తేడాతో విజయం సాధించి విశ్వవిజేతగా నిలిచింది. సఫారీ జట్టు నిర్దేశించిన 83 పరుగుల లక్ష్యాన్ని, టీమిండియా అమ్మాయిలు 11.2 ఓవర్లలో 1 వికెట్? కోల్పోయి ఛేదించారు. గొంగడి త్రిష 33 బంతుల్లో 44 పరుగులు (8ఐ4) చేసి నాటౌట్‌గా నిలిచింది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 82 పరుగులకు ఆలౌటైంది. భారత బౌలర్ల విజృంభనతో సఫారీ జట్టు విలవిల్లాడింది. మికీ వాన్ (23 పరుగులు)టాప్ స్కోరర్?. నలుగురు ప్లేయర్లు పరుగుల ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరారు. భారత జట్టు బౌలర్లలో త్రిష 3, పరునిక, ఆయూషి, వైష్ణవి తలో 2, షబ్నమ్ 1 వికెట్ తీశారు.




**అదరగొట్టిన తెలంగాణ అమ్మాయి త్రిష**

ఈ టోర్నీలో తెలంగాణ అమ్మాయి గొంగడి త్రిష అద్భుతంగా రాణించింది. బ్యాటింగ్, బౌలింగ్‌లో దుమ్మురేపింది. ఈ టోర్నీలో సెంచరీ బాదేసింది. ఫైనల్?లోనూ మూడు వికెట్లతో రాణించి, విజయానికి కారణమై అందరి దృష్టిని ఆకర్షించింది. ఇక ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా గొంగడి త్రిష నిలిచింది.

## 37 బంతుల్లో అభిషేక్ శర్మ సెంచరీ.. !



ఇంగ్లండ్, టీం ఇండియా మధ్య ముంబైలో జరుగుతున్న ఐదవ, చివరి టీ-20 మ్యాచ్‌లో అభిషేక్ శర్మ శతకం పూర్తి చేశాడు. టాస్ గెలుచుకున్న ఇంగ్లండ్.. ఫీల్డింగ్ ఎంచుకుంది. 10.1 ఓవర్లు ముగిసే సరికి టీం ఇండియా రెండు వికెట్లు కోల్పోయి 145 పరుగులు చేసింది. ఓపెనర్ అభిషేక్ శర్మ కేవలం 37 బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. ఐదు ఫోర్లు, పది సిక్సర్లతో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మరో ఓపెనర్ సంజు శాంసన్ 16 పరుగులు చేసి వుడ్ బౌలింగ్‌లో ఆర్చర్ క్యాచ్ పట్టడంతో పెవిలియన్ బాట పట్టాడు. తర్వాత వచ్చిన తిలక్ వర్మ, సారథి సూర్య కుమార్ యాదవ్ ఔటయ్యారు. తిలక్ వర్మ 24 పరుగులు, సూర్య కుమార్ యాదవ్ రెండు పరుగులు చేశారు. తిలక్ వర్మ, సూర్య కుమార్ యాదవ్ కార్స్ బౌలింగ్‌లోనే సాల్ట్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ బాట పట్టారు.

# స్పోర్ట్స్

## చివరి టీ-20లో ఇంగ్లండ్‌పై టీం ఇండియా 150 పరుగులతో విజయం..!



ఇంగ్లండ్, టీం ఇండియా మధ్య ముంబైలోని వాంఖడే స్టేడియంలో ఆదివారం జరుగుతున్న చివరి-ఐదో టీ20 మ్యాచ్‌లో 248 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ బ్యాటర్లు భారత్ బౌలర్ల దాటికి విలవిలలాడారు. క్రీజ్‌లో నిలవలేక పోయారు. ఫలితంగా కేవలం 10.3 ఓవర్లలోనే 97 పరుగులకు ఆలౌట్ అయ్యారు. దీంతో 150 పరుగుల తేడాతో టీం ఇండియా భారీ విజయాన్ని నమోదు చేసింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 3-2 తేడాతో సొంతం చేసుకుంది. భారీ విజయ లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఓపెనర్ ఫిల్ సాల్ట్ 23 బంతుల్లో ఏడు ఫోర్లు, మూడు సిక్సర్లతో 55 పరుగులు చేసి మెరుపులు మెరిపించినా ఉపయోగం లేకపోయింది. మరో ఓపెనర్ బెన్ డకెట్ డకౌట్ అయ్యాడు. జాకబ్ బెతెల్ పది పరుగులు చేసి శివమ్ దూబే బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. మిగతా బ్యాటర్లెవరూ క్రీజ్‌లో నిలవలేక పోయారు. సారథి జాస్ బట్లర్ కేవలం ఏడు పరుగులకు వరుణ్ చక్రవర్తి బౌలింగ్‌లో తిలక్ వర్మకు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ బాట పట్టాడు. హ్యారీ బ్రూక్ రెండు, లియాం లివింగ్‌స్టోన్ తొమ్మిది పరుగులు, బ్రైడాన్ కార్స్ మూడు, అదిల్ రషీద్ ఆరు పరుగులు చేశారు. భారత్ బౌలర్లలో మహ్మద్ షమీ మూడు, వరుణ్ చక్రవర్తి, శివమ్ దూబె, అభిషేక్ శర్మ రెండేసి వికెట్ల చొప్పున తీసుకున్నారు. అంతకు ముందు ఇంగ్లండ్ జట్టు ముందు టీం ఇండియా 248 పరుగుల విజయ లక్ష్యాన్ని నిలిపింది. తొలుత టాస్ గెలుచుకున్న ఇంగ్లండ్ ఫీల్డింగ్ ఎంచుకున్నది. భారత్ ఓపెనర్లు సంజూ శాంసన్, అభిషేక్ శర్మ బ్యాటింగ్‌కు దిగినా సంజూ శాంసన్ ఏడు బంతుల్లో ఒక ఫోర్, రెండు సిక్సర్లతో 16 పరుగులు చేశాడు. మార్క్ వుడ్ బౌలింగ్‌లో జోఫ్రా అర్చర్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ దారి పట్టాడు. వన్ డౌన్ బ్యాటర్ తిలక్ వర్మ, సారథి సూర్య కుమార్ యాదవ్ వెంటవెంటనే ఔటయినా అభిషేక్ శర్మ క్రీజ్‌లో నిలుచుండి పోయాడు.37 బంతుల్లో స్పీడ్‌గా సెంచరీ పూర్తి చేసుకున్న అభిషేక్ శర్మ నిలకడగా ఆడి స్కోర్ పెంచాడు. మొత్తం 54 బంతుల్లో 135 పరుగులు చేసి అదిల్ రషీద్ బౌలింగ్‌లో జోఫ్రా ఆర్చర్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. శివం దూబె 13 బంతుల్లో 30 పరుగులు, అక్సర్ పటేల్ 15 పరుగులుచేశారు. ఇంగ్లండ్ బౌలర్లలో బ్రైడన్ కార్స్ మూడు, మార్క్ వుడ్ రెండు, జోఫ్రా ఆర్చర్, జామీ ఓవర్టన్, అదిల్ రషీద్ చెరో వికెట్ తీశారు. తొలుత టీం ఇండియా నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లు కోల్పోయి 247 పరుగులు చేసింది.



# క్యూట్ ఫొటోలతో కేకపెట్టించిన నేహా శెట్టి..

కుర్రాళ్లు రాధిక అని ముద్దుగా పిలుచుకునే నేహాశెట్టి. పూరీ డైరెక్షన్‌లో వచ్చిన మెహబూబా సినిమా ద్వారా నేహా.. టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. కానీ సినిమా ఫలితం ఆశించినట్టుగా రాలేదు. తొలి సినిమాలో అందంతో ఆకట్టుకుందిఈ బ్యూటీ మాత్రం కుర్రాళ్లకు కనెక్ట్ అయింది. దీంతో అందాల ఆరబోతకు తెరతీసింది. ఆ తర్వాత వచ్చిన నేహ సినిమా గల్లీ రౌడీ కూడా ఆడలేదు. నెక్ట్స్ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ చిత్రంలో అతిథి పాత్రలో మెరిసింది.ఇలా అపజాయాల బాటలో ఉన్న నేహాకు%ొా% డిజే టిల్లు దిమ్మతిరిగిపోయే సక్సెక్ ఇచ్చింది. 2022 లో రిలీజ్ అయిన ఈ సినిమా నేహా ఫేట్ మారిపోయింది. రాధిక పాత్రలో ఆమె జీవించింది అనే చెప్పాలి. ఈ మూవీ తర్వాత నేహాను చాలామంది రాధిక అనే పిలుస్తున్నారు.ఇదే ఊపులో.. యంగ్ హీరో కార్తికేయ సరసన బెదురులంక.. కిరణ్ అబ్బవరం సరసన రూల్స్ రంజన్ సినిమాలు చేసింది. కానీ ఆ సినిమాలు సక్సెస్ అవ్వలేదు. టిల్లు స్క్వేర్‌లో అతిథి పాత్ర వేసి. రాధికగా మళ్లీ రంజింపజేసిందిఆ తర్వాత విశ్వక్ సేన్ సరసన గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమా నటించగా.. అది సో సోగా ఆడింది. ప్రస్తుతం ఈ అమ్మడి చేతిలో సినిమాలు ఏం లేవు. ఇక సినిమాలన్నీ సంగతి పక్కనపెడితే.. సోషల్ మీడియాలో అమ్మడి ఫోటోల రచ్చ మాములుగా ఉండదు. నిత్యం హాట్ హాట్ ఫొటోస్‌తొ నేహా కొంటెకారును కవ్విస్తూ ఉంటుంది



# నాగచైతన్య తండేల్ మాస్ జాతర..

## ఫోకస్ అంతా అల్లు అర్జున్ స్పీచ్‌పైనే.. !

టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగచైతన్య కాంపౌండ్ నుంచి వస్తోన్న తాజా ప్రాజెక్ట్ తండేల్ . చందూమొండేటి డైరెక్షన్‌లో రొమాంటిక్ డ్రామా ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రంలో సాయిపల్లవి హీరోయిన్‌గా నటిస్తోంది. ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం.తండేల్ మాస్ జాతర ఈవెంట్ నేడు హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో జరుగనుందని తెలిసిందే. ఈవెంట్‌కు అల్లు అర్జున్ ముఖ్య అతిథిగా రాబోతున్నాడు. కాగా గతేడాది డిసెంబర్ 4న రాత్రి ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్‌లో పుష్ప 2 ది రూల్ బెనిఫిట్ షో నేపథ్యంలో అల్లు అర్జున్ రాక సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ (9)కు గాయలయ్యాయని తెలిసిందే. ఈ ఘటనలో అరెస్టైన అల్లు అర్జున్ బెయిల్‌పై విడుదల కూడా అయ్యాడు. మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం కూడా ప్రకటించి అండగా ఉంటామని హామీ కూడా ఇచ్చింది బన్నీ టీం. కాగా తండేల్ మాస్ జాతర ఈ ఘటన తర్వాత జరుగుతున్న ఈవెంట్ కావడం.. అందులోనా అల్లు అర్జున్ చీఫ్ గెస్ట్‌గా వెళ్తుండటంతో బన్నీ స్పీచ్ ఎలా ఉండబోతుందని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా వస్తోన్న ఈ మూవీని గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తండేల్ నాగచైతన్య-చందూ మొండేటి కాంబోలో రాబోతున్న మూడో సినిమా ఇది.

# హ్యాట్రిక్ కాంబినేషన్.. ది ప్యారడైజ్ స్టన్నింగ్ వార్త షేర్ చేసిన నాని





టాలీవుడ్ న్యాచురల్ స్టార్ నాని అభిమానులను ఎంటర్‌టైన్ చేసేందుకు వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి దసరా ఫేం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో నటిస్తోన్న ది ప్యారడైజ్ 2 ప్రాజెక్టుగా వస్తోన్న ఈ మూవీకి సంబంధించి ఆసక్తికర విషయం షేర్ చేసింది నాని టీం.ఈ చిత్రానికి పాపురల్ మ్యూజిక్ కంపోజర్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించబోతున్నాడు. ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. మా హ్యాట్రిక్ కాంబినేషన్.. అనిరుధ్‌కు స్వాగతం అంటూ ట్వీట్ చేశాడు నాని. ఇప్పటికే నాని-అనిరుధ్ కాంబోలో వచ్చిన జెర్సీ, గ్యాంగ్ లీడర్ సినిమాలు మంచి టాక్ తెచ్చుకున్నాయని తెలిసిందే. ఇక హ్యాట్రిక్ సినిమా ఎలా ఉండబోతుందోనని అప్పుడే చర్చించుకోవడం మొదలుపెట్టారు నెటిజన్లు, మూవీ లవర్స్. ఈ మూవీని ఎస్‌ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌లో దసరా ఫేం సుధాకర్ చెరుకూరి తెరకెక్కిస్తున్నారు. హింస, రక్తపాతం, తుపాకులు. గ్లోరీ, ఒక మనిషి.. అంటూ ఇప్పటికే నాని- శ్రీకాంత్ ఓదెల టీం విడుదల చేసిన లుక్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ చిత్రంలో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు మెయిన్ విలన్‌గా కనిపించబోతున్నాడని వార్తలు వస్తుండగా.. దీనిపై నాని టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. నాని మరోవైపు హిట్ ఫేం శైలేష్ కొలను డైరెక్షన్‌లో మూడో పార్ట్ హిట్ 3 కూడా చేస్తుండగా.. ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది.



# కియరాకు కలిసిరావడం లేదే పాపం..!

## తెలుగులో ఛాన్స్‌కు దక్కేనా.?

బాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా వెలుగొందుతోన్న కియారా అద్వానీ మహేశ్ బాబు భరత్ అనే నేను సినిమాతో టాలీవుడ్ కు పరిచయమైంది. మొదటి సినిమాతోనే పక్కింటమ్మాయిగా పేరు తెచ్చుకుంది. ఈ అమ్మడి అందానికి అందరూ ఫిదా అయ్యారు.ఆతర్వాత రామ్ చరణ్ బోయపాటి కాంబినేషన్ లో వచ్చిన వినయ విధేయ రామ సినిమాలో నటించింది. కానీ ఈ సినిమా దారుణంగా డిజాస్టర్ అయ్యింది. ఈ సినిమాలో కియారా అందాలు ఒలకబోసి ఫలితం లేకుండా పోయింది. దాంతో బాలీవుడ్ కు చెక్కేసింది.బాలీవుడ్ లో వరుసగా సినిమాలు చేస్తూ దూసుకుపోయింది. అక్కడ దాదాపు స్టార్ హీరోల సరసన నటించి బీస్టార్ గా ఎదిగింది. ఈ క్రమంలోనే మరోసారి తెలుగులో ఛాన్స్ అందుకుంది. రామ్ చరణ్ కు జోడీగా నటించింది.శంకర్ దర్శకత్వంలో గేమ్ ఛేంజర్ సినిమాలో నటించింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా కూడా నిరాశపరిచింది. ఈ సినిమాతో కియారా తిరిగి టాలీవుడ్ లో రాణిస్తుందని అంతా అనుకున్నారు. కానీ అలా జరగలేదు.ఇక ఇప్పుడు ఈ అమ్మడికి తెలుగు ఆఫర్స్ వస్తాయా.? వచ్చినా చేస్తుందా.? అన్న అనుమానాలు మొదలయ్యాయి. కొంతమంది కియారా బాలీవుడ్ లో సినిమాలు చేయడమే బెటర్ అని కూడా కామెంట్స్ చేస్తున్నారు. చూడాలి మరి ఏంజరుగుతుందో.



# బాబోయ్ అనిపిస్తున్న భాగ్య శ్రీ వయ్యారాలు..

## కుర్రాళ్లను కంట్రోల్ చేయడం కష్టమే

భాగ్యశ్రీ బోర్సే.. రీసెంట్ డేస్ లో పాపులర్ అయినా బ్యూటీస్ లో ఈ అమ్మడు ఒకరు. ఈ చిన్నదాని తెలుగు ప్రేక్షకులకు పెద్దగా పరిచయం అక్కర్లేదు. ఒక్క సినిమాతో తన అందంతో మెస్మరైజ్ చేసిందీ బ్యూటీ. ఓవర్ నైట్ స్టార్ హీరోయిన్ అయింది. తెలుగులో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా మారింది.మాస్ మహారాజ రవితేజ హీరోగా నటించిన మిస్టర్ బచ్చన్ సినిమాతో భాగ్యశ్రీ బోర్సే పేరు మారుమ్రోగింది. ఈ సినిమా రిజల్ట్ ఎలా ఉన్న ఈ అమ్మడికి మాత్రం బాగానే కలిసొచ్చింది. ఈ సినిమా నిరాశపరిచిన. భాగ్యశ్రీ బోర్సే క్రేజ్ మాత్రం పెరిగిపోయింది.సినిమా రిలీజ్ కంటే ముందే ఈ చిన్నదాని పోస్టర్స్ కు ప్రేక్షకులు ముఖ్యంగా కుర్రాళ్ళు ఫిదా అయ్యారు. ఇక ఇప్పుడు ఈ అమ్మడు వరుస ఆఫర్స్ అందుకుంది. రీసెంట్ గానే రామ్ పోతినేని సినిమాను కమిట్ అయ్యింది. ఈ సినిమా సైలెంట్ గా షూటింగ్ జరుపుకుంటుంది.ఇదిలా ఉంటే సోషల్ మీడియాలో మాత్రం ఈ ముద్దుగుమ్మ దుమారం రేపుతోంది. తన హాట్ హాట్ ఫొటోలతో హీటు పెంచేస్తుంది. అందాలు ఆరబోస్తూ అమ్మబాబోయ్ అనేలా చేస్తుంది. ఓ వైపు చీరకట్టుతో అందంగా మరో వైపు మోడ్రన్ డ్రస్సుల్లో వయ్యారంగా కవ్విస్తుంది.తాజగా భాగ్యశ్రీ బోర్సే షేర్ చేసిన ఫోటోలు కుర్రాళ్లకు మత్తెక్కిస్తున్నాయి. బ్లాక్ కలర్ డ్రస్ లో మైండ్ బ్లాక్ చేసింది. ఈ అమ్మడి ఫోటోలు నెట్టింట రచ్చ చేస్తున్నాయి. ఈ ఫోటోలకు కుర్రాళ్లకు రొమాంటిక్ కామెంట్స్ చేస్తున్నారు.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492